


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 88 | బుధవారం 19 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 88 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 WEDNESDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


## వైకుంఠ ద్వార దర్శనాలపై టీటీడీ నిర్ణయాలు- స్థానికులకు గుడ్ న్యూస్



అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి అత్యవసర సమావేశం కొద్దిసేపటి కిందటే ముగిసింది. దీనికి ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షత వహించారు. పాలక మండలి సభ్యుడు, కార్యనిర్వాహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్ ఇందులో పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి దర్శనాలపై చర్చించడానికి టీటీడీ ట్రస్టు బోర్డు ఈ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా పలు నిర్ణయాలను తీసుకుంది.డిసెంబర్ 30 నుండి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలను కల్పించాలని టీటీడీ పాలక మండలి నిర్ణయించింది. ఉత్తర ద్వార దర్శనంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మానించింది. 10 రోజుల్లో మొత్తం 182 గంటల పాటు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించాల్సి ఉండగా.. ఇందులో 90 శాతం అంటే.. 164 గంటల పాటు సామాన్య భక్తులకే కేటాయించాలని టీటీడీ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. దీంతో- సామాన్య భక్తులకు పెద్ద పీట వేసినట్టవుతుందని బీఆర్ నాయుడు తెలిపారు.వైకుంఠ ద్వారం ఏర్పాటైన మొదటి మూడు రోజులు 300 రూపాయలు, శ్రీవాణి కోటా టికెట్ల దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.

జనవరి 2 వ తేది నుండి 8వ తేది వరకు రోజుకు రూ.300 దర్శన టిక్కెట్లు- 15,000, శ్రీవాణి దర్శన టికెట్లు- 1,000 రెగ్యూలర్ పద్ధతిలో టీటీడీ మంజూరు చేయనుంది.

ఇందులో కూడా మొదటి మూడు రోజులకు ఈ- డిప్ ద్వారా టికెట్ల కేటాయింపు ఉంటుంది.

ఈ నెల 27 నుండి డిసెంబర్ 1వ తేది వరకు దర్శన టోకెన్ల రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించింది.

డిసెంబర్ 2వ తేదీన డిప్ ద్వారా ఎంపికైన వారికి టోకెన్లను కేటాయిస్తారు.

టీటీడీ వెబ్ సైట్, యాప్, వాట్సాప్ ద్వారా పారదర్శకంగా టోకెన్ల జారీ, రిజిస్ట్రేషన్లకు అవకాశం.

%ళాశీషవతీవస దీఎ ాశీస్త్రశీ జీబఎఅశ్రీవవ ఎఅశ్రీశ్రీం దీఎ జుశ్రీవష్ఱశీఅ%: మందకొండిగా సాగుతోన్న పోలింగ్..! ఎ జనవరి 6, 7, 8 తేదీల్లో తిరుమల, తిరుపతి స్థానికులకు రోజుకు 5,000 టోకెన్లు మంజూరు చేస్తుంది టీటీడీ

ఆన్ లైన్ లో ముందు బుక్ చేసుకున్న వారికి ముందు ప్రాతిపదికన టోకెన్లు అందుతాయి.

10 రోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా మిగిలిన అన్ని రకాల ప్రివిలేజ్ దర్శనాలు రద్దయ్యాయి.

## ఓటమికి బాధ్యత వహిస్తూ మౌనదీక్ష చేపట్టబోతున్న ప్రశాంత్ కిశోర్

- బీహార్ ఎన్నికల ఓటమికి పూర్తి బాధ్యత తనదేనన్న ప్రశాంత్ కిశోర్
- ప్రజల నమ్మకాన్ని గెలవడంలో విఫలమయ్యామని అంగీకారం
- ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న మౌన ఉపవాసం చేయనున్నట్లు ప్రకటన




న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయానికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు జన్ సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. ఫలితాల అనంతరం తొలిసారిగా మీడియాతో మాట్లాడిన ఆయన, తమ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోలేకపోయిందని అంగీకరించారు. ఈ వైఫల్యానికి ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న గాంధీ భీతిహర్వా ఆశ్రమంలో ఒకరోజు మౌన ఉపవాసం చేయనున్నట్లు తెలిపారు."బీహార్ రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో కొత్త పాత్ర పోషించాం. కానీ ప్రజలు మమ్మల్ని తిరస్కరించారు. మా ఆలోచనల్లోనే ఎక్కడో లోపం ఉండి ఉంటుంది. వంద శాతం బాధ్యత నాదే. చాలా నిజాయతీగా ప్రయత్నించాం, కానీ విఫలమయ్యాం. ఈ నిజాన్ని అంగీకరించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు" అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. గత మూడేళ్లుగా తన శక్తినంతా ధారపోసి పనిచేసినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, తాను వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పీకే స్పష్టం చేశారు. బీహార్‌ను బాగు చేయాలనే తన సంకల్పం నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. "నేను తప్పులు చేసి ఉండొచ్చు, కానీ ఎలాంటి నేరం చేయలేదు. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టలేదు. హిందూ-ముస్లిం రాజకీయాలు చేయలేదు. డబ్బులిచ్చి ఓట్లు కొనే నేరానికి పాల్పడలేదు" అని వ్యాఖ్యానించారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన ప్రశాంత్ కిశోర్ పార్టీ జన్ సురాజ్.. ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోవడమే కాకుండా, అభ్యర్థులంతా డిపాజిట్లు కోల్పోవడం గమనార్హం.

## నితీశ్ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు, లోకేశ్... ఈ నెల 20న పాట్నాకు పయనం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమ ంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా వారికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఇరువురు నేతలు ఈ నెల 20వ తేదీన పాట్నాకు వెళ్లనున్నారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నారా లోకేశ్ ఎన్డీఏ కూటమి తరఫున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్న విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో ఆయన రాష్ట్రంలో పర్యటించి, పలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా, తన పర్యటనలో భాగంగా పలువురు బీహార్ పారిశ్రామికవేత్తలతో సమావేశమై చర్చలు జరిపారు.ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని వచ్చిన ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాట్నా వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. 20వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో వారు పాల్గొని నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేయనున్నారు.

## ఈవీఎంలలో ముందే 25 వేల ఓట్లు.. ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం

- ఈవీఎంలలో ముందే 25 వేల ఓట్లు పడ్డాయని ఆర్జేడీ నేత ఆరోపణ
- సాంకేతికంగా అసాధ్యమని తేల్చి చెప్పిన ఎన్నికల సంఘం
- ఈవీఎంను ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని తేల్చిన ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు ముందే ఈవీఎంలలో 25 వేల ఓట్ల చొప్పున ఓట్లు పడ్డాయన్న ఆర్జేడీ సీనియర్ నేత జగదానంద సింగ్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. ఆయన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపింది.బీహార్ తీర్పు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించలేదని, ఈవీఎంలలో అవకతవకలు జరిగినందున న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం లేకపోలేదని ఆర్జేడీ సోమవారం పేర్కొంది. పోలింగ్ ప్రారంభానికి ముందే ప్రతి ఈవీఎంలలో 25 వేల ఓట్లు పడ్డాయని, అయినప్పటికీ తాము 25 సీట్లు సాధించామని జగదానంద సింగ్ అన్నారు.ఈ ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం, ఇది సాంకేతికంగా అసాధ్యమని స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియలో అనుసరించిన నిబంధనల ప్రకారం ఇవి తప్పుడు ఆరోపణలని పేర్కొంది. పోలింగ్‌కు ముందు 25 వేల ఓట్లు ఉండటం అనేది అసాధ్యమని తెలిపింది. ఈవీఎంలకు బ్లూటూత్, ఇంటర్నెట్, ఇతర కనెక్షన్లు ఏవీ ఉండవని గుర్తు చేసింది. బయటి నుంచి ఈవీఎంను యాక్సెస్ చేయడం లేదా డిజిటల్ ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని తెలిపింది.పోలింగ్‌కు ముందు ఈవీఎంలలో ప్రతి అభ్యర్థికి సున్నా ఓట్లు కనిపిస్తాయని తెలిపింది. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపింది. ఆ తర్వాత మాక్ పోల్ ఓట్లను కూడా తొలగిస్తారని వెల్లడించింది. ఈవీఎంల పంపిణీ కూడా ర్యాండమ్‌గా ఉంటుందని, కాబట్టి ఏ ఓటింగ్ యంత్రం ఏ పోలింగ్ కేంద్రానికి వెళుతుందో ఎవరూ చెప్పలేరని స్పష్టం చేసింది. పోలింగ్ ప్రక్రియ ప్రతి దశలో పార్టీల ఏజెంట్లు ఉంటారని తెలిపింది.రెండు విడతల్లోనూ ఆర్జేడీ ఒక్కసారి కూడా అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల సంఘం తెలిపింది. జగదానంద్ సింగ్ కూడా ఆధారాలను సమర్పించలేదని వెల్లడించింది. మాక్ పోల్ సర్టిఫికెట్లు, ఫామ్ 17సీ, ఇతర పత్రాలపై ఆర్జేడీ సొంత ఏజెంట్లు సంతకం చేశారని తెలిపింది. కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఆరోపణలు చేస్తున్నట్లు పేర్కొంది.

## ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు: నారా లోకేశ్

- గూగుల్ ప్రాజెక్ట్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- ఏపీని ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా మారుస్తామని వ్యాఖ్య
- గూగుల్ డేటా సెంటర్ విలువ ప్రజలకు తెలుసన్న మంత్రి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు.తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. రేడియేషన్ వంటి ఆందోళనలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని లోకేశ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదని, తద్వారా యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమని ఆయన పేర్కొన్నారు.

## టీటీడీ పరకామణి కేసు... కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

- నిందితులు, సాక్షులకు భద్రత కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు
- ఏపీ సీఐడీ డీజీకి స్పష్టమైన ఆదేశాల జారీ
- సీవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద మృతి నేపథ్యంలో కీలక పరిణామం




అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరైన టీటీడీ మాజీ సీవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం... కేసులోని నిందితులు, సాక్షుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది.ఈ కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్‌తో పాటు ఇతర సాక్షులందరికీ పూర్తిస్థాయి భద్రత కల్పించాలని ఏపీ సీఐడీ డీజీని హైకోర్టు ఆదేశించింది. కేసు విచారణ ముగిసేంత వరకు వారికి ఎలాంటి హాని కలగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. విచారణ సమయంలో అనవసర ఇబ్బందులు తలెత్తకుండా, సాక్షుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది.పరకామణి చోరీ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే కొన్ని రోజుల క్రితం సతీశ్ కుమార్ మరణించడం తీవ్ర కలకలం రేపింది. మొదట అనుమానాస్పద మృతిగా నమోదైన ఈ కేసును, ఆ తర్వాత హత్య కేసుగా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సాక్షుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. కేసు తదుపరి విచారణను డిసెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది.

# కేజీ నుంచి పీజీ వరకు విద్యను తీసుకొచ్చిన అపర భగీరథుడు కీర్తిశేషులు ముప్పలనేని



రాయల్ జర్నలిజం (బాపట్ల),నవంబర్ 18 బాపట్ల లో కేజీ నుంచి పీజీ వరకు విద్యను తీసుకొచ్చిన అపర భగీరథుడు కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు ఆని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. విద్యా ప్రదాత,మాజీ శాసనసభ్యులు,పూర్వ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు,కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు 6వ వర్ధంతి సందర్భంగా మంగళవారం శేషగిరిరావు స్మృతి వనం వద్ద తనయుడు ముప్పలనేని శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు మరియు టిడిపి పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం, ఆయన అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయ రంగంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించారని, కేజీ నుంచి పీజీ వరకు విద్యను బాపట్ల లో అందుబాటులో ఉంచి,ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి,వేల మందికి ఉపాధి చూపడంతో వారి మనస్సులో చిరస్థాయిగా నిలిచిన ముప్పలనేని శేషగిరిరావు చిరస్మనియులని తనయుడు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ ముప్పలనేని శేషగిరిరావు కుటుంబ సభ్యులు,పలువురు అభిమానులు పాల్గొన్నారు.



# సౌదీ మృతుల కుటుంబాలకు అండగా నిలుద్దాం

- దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు గారితో చర్చిస్తా..
- మృతుల కుటుంబాల కోసం ప్రార్థించండి
- మౌజన్లు, ఇమామ్ లతో సమావేశమైన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు,నవంబర్ 18 : సౌదీలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున అండగా నిలిచేందుకు తాను సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడతానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సౌదీ అరేబియాలో బస్సు ప్రమాద ఘటన మృతులకు సంతాపం తెలిపేందుకు స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో మంగళవారం ఇమామ్ లు, మోజన్లతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పవిత్ర యాత్రకు వెళ్లిన వారు అర్ధంతరంగా తనువు చాలించటం చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో మృతుల కుటుంబ సభ్యులకు అందరూ అండగా నిలవాల్సి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మృతుల కుటుంబాల వేదనను ఎవరు తీర్చలేనిదని, వారికి ఆ భగవంతుడు తోడుగా నిలవాలని ప్రతి ఒక్కరూ ప్రార్థనలు చేయాలని ఇమామ్ లు, మౌజన్లకు సూచించారు. గుంటూరు నుంచి మక్కా యాత్రకు వెళ్లినముస్లిం సోదరులు క్షేమంగా ఉన్నారన్నారు. అనంతరం ఈ ఏడాదికి మౌజన్లు, ఇమామ్ ల గౌరవ వేతనం రూ.90 కోట్లు అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముస్లిం మహిళల ఆర్థిక స్వావలంబనకు విరివిగా సబ్సిడీపై రుణాలందిస్తున్నామని తెలిపారు. ఉపాధి శిక్షణతోపాటు స్కిల్ కమ్యూనికేషన్స్ ద్వారా జీవనోపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజ సేవలో వందేళ్లు



**తణుకు 18 నవంబర్**

పశ్చిమగోదావరి జిల్లా స్థానిక తణుకు రాష్ట్రపతి రోడ్డు నందు వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రజల్లోకి ఆర్ఎస్ఎస్ చేసిన కార్యక్రమాలు ఆర్ఎస్ఎస్ యొక్క భావజాలాన్ని తెలియజేయడం కొరకు పత్రికలు పంచిపెట్టారు .1925 (శాలివాహన శకం1847, విక్రమ శకం 1982) విజయదశమి నాడు ప్రారంభించబడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూా%) స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగాఆర్.ఎస్.ఎస్ సూచన మేరకు"సర్వ వ్యాప్తి , సర్వ స్పర్శ" గృహ సంపర్క్ కార్యక్రమం తణుకు రాష్ట్రపతి రోడ్డులో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అనేక మంది RSS కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని వాణిజ్య- వ్యాపార సంస్థల వారిని కలిసి సంఘ్ యొక్క ఉద్దేశాలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఖండ్ సంఘచాలక్ మద్దిపాటి రాజశేఖర్, విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి భూపతిరాజు సుబ్బరాజు, వికసిత్ భారత్ కన్వీనర్ సత్తిరాజు వెంకట సుబ్రహ్మణ్యం, భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి డా:ముళ్ళపూడి రేణుక ,తణుకు బిజెపి టౌన్ ప్రెసిడెంట్ బొల్లాడ నాగరాజు , మహిళామోర్చా జిల్లా ఉపాఅధ్యక్షురాలు కామర్సు కిరణ్మయీ, దాట్ల సత్యనారాయణ రాజు (జనతా డాక్టర్), తణుకు బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు పులమాల వీరభద్రం, బిజెపి సీనియర్ నాయకులు కొడమంచిలి జితేంద్ర బుద్దాల రాజలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# పర్యావరణ అనుమతులు, వాల్టా చట్టం ఆధారంగా ఇసుక రేవులు అనుమతించాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల),నవంబర్ 18పర్యావరణ అనుమ తులు, వాల్టా చట్టం ఆధారంగా ఇసుక రేవులు అనుమతించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.కృష్ణ నది పరివాహక ప్రాంతాలలో ఇసుక లభ్యత ఉందని కలెక్టర్ చెప్పారు. కొల్లూరు మండలం జువ్వలపాలెం ఇసుక రేవులో 14.960 హెక్టార్ల ఇసుక లభ్యత ఉందని స్పష్టం చేశారు. స్థానికుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ తదుపరి ఆ ప్రాంతం నుంచి ఇసుక తవ్వడానికి అనుమతి ఉంటుందన్నారు. ప్రజా అభిప్రాయ సేకరణ నిబంధన అనుసరించి వేగంగా చేపట్టాలన్నారు. ఓలేరు రేవులో ఇసుక తవ్వకాలు జరపడానికి ముందస్తు పరిశీలన చేయాల్సి ఉందన్నారు. నూతనంగా కొల్లూరు మండలంలోని చిలుమూరు, గాజుర్లంక వద్ద మూడు రేవులను గుర్తించామని చెప్పారు. సాంకేతిక నిపుణులు, కమిటీలోని ఆయా శాఖల అధికారులు కలిసి క్షేత్రస్థాయి పరిశీలన తదుపరి అనుమతులు ఇవ్వాల్సి ఉందన్నారు. తాజాగా గుర్తించిన చిలుమూరు ఇసుక రేవులో 4.900 హెక్టార్లలో ఇసుక లభ్యత ఉందన్నారు. అలాగే గాజుర్లంక-ఏ ప్రాంతంలో 4,900 హెక్టార్లు, గాజుర్లంక-బి ప్రాంతంలో 4,900 హెక్టార్లు సిద్ధంగా ఉందన్నారు. ఆ ప్రాంతాల్లో తవ్వ డానికి అధికారికంగా అనుమతులు రావాల్సి ఉంద న్నారు. వాల్టా చట్టం ఆధారంగా పర్యావరణ అనుమ తులను పరిశీలించాలన్నారు. భూగర్భ జలాల సముతు ల్యత పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇసుక రేవులు ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఉంచాలన్నారు. వాటిని ఇంటర్నెట్ ద్వారా కలెక్టరేట్ కు అనుసందా నించాలన్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యత జిల్లాలోని ఇసుక రేవుల వద్ద ఉందని కలెక్టర్ చెప్పారు. వాటిని చట్టబద్ధంగా వినిపించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావే శంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి బి రామచంద్ర, భూగర్భ జల శాఖ ఏడి సురేష్, డి టి ఓ పరంధామరెడ్డి, జిల్లా



పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం మెరుగు పడాలి సమానత్వం పాటించాలి

## బాపట్ల,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల),నవంబర్ 18 విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడాలంటే తప్పనిసరిగా క్రీడలు నిర్వహిస్తూ, తరగతి గదులలో సమానత్వం పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మానసిక ఆరోగ్యంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది.విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. భవిష్యత్తు సమాజ నిర్మాణం తరగతి గదులలోనే ప్రారంభమవుతుందనే విషయాలను అధికారులు గుర్తించాలన్నారు. విద్యార్థులను చిన్నచూపు చూడరాదన్నారు. భేదాభిప్రా యాలకు తావులేకుండా ప్రతి విద్యార్థితో ఉపాధ్యాయులు చక్కగా ప్రవర్తించాలన్నారు. 6.7 శాతం విద్యాసంస్థల్లోనే ఆత్మహత్యల కేసులు నమోదవుతున్నాయని వివరించారు. రేపటి భావి భారత పౌరులను చక్కగా బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల్లో మానసిక స్థితి మెరుగుపరచాలని, మానసికస్థైర్యాన్ని వృత్తి చేయాలన్నారు. ఇందు కొరకు పాఠశాల, కళాశాల, కోచింగ్ సెంటర్లలో వందమంది విద్యార్థులు దాటితే తప్పనిసరిగా ఒక సైకియార్టిస్ట్ ఉండాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నైతిక విలువలను పెంపొందించాలన్నారు. మానసిక ఆరోగ్యంపై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలు, పాటించాల్సిన నిబంధనలపై ప్రతి విద్యా సంస్థకు వాటి ప్రతులను పంపాలన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రతి విద్యార్థి సంస్థలో ఫిర్యాదుల విధిగా ఉంచాలని, ప్రతి రెండవ సోమవారం నాలుగవ సోమవారం వాటిని అధికారులు తెరిచి చూడాలన్నారు. విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తే వాటిపై తక్షణమే స్పందించి, చర్యలు తీసుకోవాలన్నారు.మానసిక ఒత్తిడికి గురయ్యే విద్యార్థులు, ఆత్మహత్య ఆలోచన వచ్చే విద్యార్థుల కొరకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 14416 టెలిమానస్ ను ఏర్పాటు చేసిందని కలెక్టర్ చెప్పారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులు ఎవరైనా ఈ నెంబర్ కు కాల్ చేయవచ్చన్నారు. 24 గంటల పాటు టెలి మానస్ పనిచేస్తుందన్నారు. జిల్లాలోని 19 డిగ్రీ కళాశాలలు, 184 జూనియర్ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలలోనూ వీటిని నోటీస్ బోర్డ్ లో ఉంచాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా ఈ సేవలు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉన్నాయని అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కర్మ యోగి ద్వారా ఆన్ లైన్ తరగతులు వినేలా విద్యార్థులకు అవగాహన కల్పించాల న్నారు. అవగాహన కార్యక్రమాలు సక్రమంగా జరుగు తున్నాయా లేదా మండల విద్యాశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు ఒక గంట సామాజిక అంశాలపై అవగాహన కల్పించేలా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జుబేర్,కమిటీలోనిఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దేశ ఆర్థిక ప్రగతికి మూల స్తంభాలు చిన్న తరహా పరిశ్రమలు

**పరిశ్రమల స్థాపనతోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు: యం.యస్.ఎం.ఈ.లకు మొదటి ప్రాధాన్యత నిచ్చినది కూటమి ప్రభుత్వమే**

**ఏపీ సీఎం చంద్రబాబు లక్ష్యం కూడా ఇదే: చిత్తూరు పార్లమెంటు పరిధిలో నా కల సహకారం అవుతోంది**

చిత్తూరు,పూతలపట్టు:నవంబర్ 18 :చిన్న తరహా పరిశ్రమలే.. దేశ ఆర్థిక ప్రగతికి గొప్ప మూలస్తంభాలన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.ఎందుకంటే అవి ఉపాధి కల్పన, ప్రాంతీయ అభివృద్ధి, సంపద పంపిణీలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. యం.యస్.ఎం.ఈ.లకు మొదటి ప్రాధాన్యత నిచ్చినది కూటమి ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. ప్రాంతీయ సమతుల్యతను పెంపొందించి.., ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు చిన్న తరహా పరిశ్రమలు దోహద పడతాయన్నారు. అందుకే వీటి స్థాపనతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని నమ్మినవారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. ఈ నేపథ్యంలోని రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు.పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా స్థాపించిన ఎం/యస్.. ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమను మంగళవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అంతకు ముందు పూతలపట్టు కు చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు



ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమ యజమాని ముత్తు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు.. బాణాసంచా కాల్చి, మంగళ వాయిద్యాల నడుమ గజ మాలతో ఘన స్వాగతం పలికారు.ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమను ప్రారంభోత్సవ కార్యక్రమ అనంతరం.. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ పాల్గొన్నారు.పరిశ్రమ నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలియజేశారు.తర్వాత ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమ ప్రాంగణంలో కలియ తిరుగుతూ అక్కడ ఏర్పాటు చేసిన యంత్రాల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువత చిన్న తరహా పరిశ్రమలను స్థాపించి ఎంట్రప్రెన్యూర్ కావాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అన్నారు. ఈ నేపథ్యంలోనే తాను కూడా చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎం.యస్.ఎం.ఈలకు అధిక ప్రాధాన్యత నిచ్చి యువతను యువ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు నడుంబిగించట్లు చెప్పారు. పూతలపట్టులో ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమ స్థాపన ద్వారా తన కల సహకారం అవుతోందని తెలియజేశారు. చిన్న తరహా పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో, అధిక ఉపాధి అవకాశాలను అందిస్తూ, వివిధ వస్తువులు, సేవల ఉత్పత్తిలో సౌలభ్యాన్ని కల్పిస్తాయన్నారు. ఇవి చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు, ఎగుమతులకు ఇవి వెన్నుదన్నుగా నిలుస్తాయన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# ముంథా తుపాన్ ధాటికి దెబ్బతిన్న తీరప్రాంతాల కల్వర్టులపై చర్యలు తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్



రాయల్ జర్నలిజం (బాపట్ల)నవంబర్ 18 : చీరాల నియోజకవర్గ తీరప్రాంతాలు ముంథా తుపాన్ ప్రభావంతో తీవ్ర నష్టం ఎదుర్కొంటున్న నేపథ్యంలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా పరిపాలన దృష్టికి తీసుకువెళ్లేందుకు బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మంగళవారం బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుపాన్ వల్ల తీరప్రాంత గ్రామాలలో ఏర్పడిన తీవ్ర పరిస్థితులను ఆయన జిల్లా కలెక్టర్ కు వివరించారు. వాడరేవు, రామాపురం, పొట్టిసుబ్బాయిపాలెం, కఠారివారిపాలెం వంటి కీలక తీర గ్రామాల్లో కల్వర్టులు పూర్తిగా దెబ్బతిని రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన తెలిపారు. ఈ ప్రాంతాలు చీరాల మత్స్యకారుల ప్రధాన కేంద్రాలుగా ఉండడంతో వేలాది మంది ఈ మార్గాలపై ఆధారపడి తమ ఉపాధిని కొనసాగిస్తున్నారని ఆమంచి పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలనే విజ్ఞప్తితో కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. అనతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తుపాన్ ధాటికి ముఖ్యమైన రహదారులు, కల్వర్టులు తీవ్రమంగా దెబ్బతినడంతో ఆరు గ్రామాలకు చెందిన దాదాపు 20 వేల మత్స్యకారుల ఉపాధి దెబ్బతింది. రాకపోకలు పూర్తిగా ఆగిపోవడంతో చేపల వేటకు వెళ్లే పడవల చేరిక, సరుకు రవాణా అన్నీ నిలిచిపోయాయి. అంతర్గత రోడ్లు కూడా నాశనమై గ్రామాల మధ్య ప్రయాణం కష్టమైంది" అని తెలిపారు. ప్రతి వారాంతంలో చీరాల సముద్రతీర రిసార్ట్స్‌ను సుమారు 30 వేల మంది పర్యాటకులు సందర్శిస్తారు. అయితే ప్రస్తుత రహదారి పరిస్థితులు దిగజారినందున పర్యాటక రాకపోకలు తీవ్రమైన అంతరాయం ఎదుర్కొంటున్నాయి. దీని వల్ల స్థానికంగా పర్యాటక రంగంపై ఆధారపడి జీవించే వందలాది కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది" అని ఆమంచి ఆందోళన వ్యక్తం చేశారు. కల్వర్టుల పూర్తి నిర్మాణానికి సమయం పట్టే అవకాశం ఉందని, కనీసం తాత్కాలికంగా అయినా యుద్ధప్రాతిపదికన మరమ్మతులు వెంటనే చేపట్టాలని కలెక్టర్‌ను కోరానని తెలిపారు. సమస్య తీవ్రతను వినగానే కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖలను వెంటనే అప్రమత్తం చేస్తామని హామీ ఇచ్చారని ఆమంచి తెలిపారు. అంతకుముందు వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీలోని సిలోన్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆమంచి నేతృత్వంలో ప్రతినిధి బృందం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లింది. గత కలెక్టర్ కాలంలో రెండు ఎకరాల స్థలాన్ని కార్మికులకు కేటాయించినప్పటికీ, పక్కన ఉన్న విద్యుత్ ఉపకేంద్రం అధికారులు ఆ స్థలం తమదంటూ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు ఆకురాతి పద్మిని, బండ్ల తిరుమల దేవి, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మానసేవే.. మాధవ సేవకు మారు పేరు దీనదయాళ్ ఉపాధ్యాయ

- జాతీయ భావంతో ముందుకు సాగిన గొప్ప రాజకీయవేత్త
- దీనదయాళ్ శ్రవణ ఫౌండేషన్ పేరుతో సమాజానికి సేవలందించడం స్ఫూర్తి దాయకం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్

చిత్తూరు, నవంబర్ 18 :దీనదయాళ్ ఉపాధ్యాయ ఆదర్శనీయుడని, స్ఫూర్తి ప్రదాత అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ కొనియాడారు. మానసేవే.. మాధవ సేవకు ఆయన మారు పేరుగా నిలిచారన్నారు.దీనదయాళ్ శ్రావణ ఫౌండేషన్, నేషనల్ హెల్త్ మిషన్ ఆర్ బి ఎస్ కే, ఎన్ పి పి సి డి, ఎన్ సి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు నగరంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్లోనిర్వహించిన సేవా కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై..,ప్రత్యేక ప్రతిభావంతులకు వినికిడి



యంత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారన్నారని గుర్తు చేశారు. అనునిత్యం జాతీయ భావంతో ముందుకు సాగుతూ గొప్ప రాజకీయవేత్తగా ఎదిగారన్నారు. భారత స్వయంస్వాలంబన కోసం ఆయన అనునిత్యం పరితపించారని పేర్కొన్నారు. సామాజిక సేవలో తరించిన మానవామూర్తి అని ఆయన సేవా భావాన్ని ప్రశంసించారు.ఆ గొప్ప వ్యక్తి సేవా తత్పరతను ఆదర్శంగా తీసుకుని దీనదయాళ్ శ్రావణ ఫౌండేషన్ పేరుతో సమాజానికి, ప్రత్యేక ప్రతిభావంతులకు సేవలందించడం స్ఫూర్తి దాయకం అన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ పేదల సంజీవని

- రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం
- జీజీహెచ్ లో అన్ని విభాగాలూ పటిష్టం – గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- రూ.19 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



గుంటూరు,నవంబర్ 18 : సీఎం రిలీఫ్ ఫండ్ పేదల సంజీవని అని, కూటమి ప్రభుత్వంలో అరోగ్యానికి భద్రత అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ అన్నారు. మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే నసీర్ సీఎంఆ ర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ. 19 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో రూ. 6.50 కోట్ల నిధులు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి పంపిణీ చేశామన్నారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాల్లో వ్యక్తులు అనుకోకుండా అనారోగ్యానికి గురవడంతో అప్పుల్లో కూరుకుపోయామని తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేయించి తమను ఆదుకున్నారని చెప్పారు. దీనికి సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నసీర్ కు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. గుంటూరు జీజీహెచ్ ను ఆంధ్రలోనే ఆదర్శవంతంగా మారుస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా, కార్పొరేటర్లు చీప్తి, ముప్పావరపు భారతి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి, సయ్యద్ అన్వార్, కొనాకళ్ళ సత్యం, పోతురాజు చంద్రశేఖర్, మొహమ్మద్ హాఫిజ్, చల్లా ఆంజనేయ ప్రసాద్, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, అబ్దుల్ సలీం, రబ్బానీ,మొవ్వ శైలజ, ఉస్మాన్, సూర్రె శ్రీనివాస్, బ్రహ్మసాని శ్రీను, సాయి బాబు, దినేష్, ముకుందరావు, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, మాజీ కార్పొరేటర్ ఈర్ల గురువయ్య, వంగర ఏడుకొండలు, మాలకొండయ్య, చెట్టు కనకరావు, అల్లం బాజీ, హుస్సేన్, సుబ్బారావు, కె ఎం ఈ హుస్సేన్, విజయ్ కుమార్, బాజీ, రఫీ, శ్రీను, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన

రాయల్ జర్నలిజం (బాపట్ల),నవంబర్ 18 బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని శక్తి బృందాలు వారి పరిధిలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి డెమో చేసి ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ అనే విషయాలను, కళాశాలలోని విద్యార్థినిలకు శక్తి యాప్, మహిళలకు సంబంధించిన చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు తదితర పలు విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా మహిళ ఎస్సై ఎం. అనిత ఆధ్వర్యంలోని బాపట్ల జిల్లా హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం మంగళవారం బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలో గల మాతృశ్రీ ఓరియెంటల్ కాలేజీలోని విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో శక్తి యాప్ ఏ విధంగా



మొబైల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలి, దానిని అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా వినియోగించుకోవాలి, యాప్‌లో నిక్షిప్తమై ఉన్న విస్తృతమైన సమాచారం తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. దానితో పాటు ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, ఆ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఏ విధంగా వ్యవహరించాలి, మహిళలకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టం, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయంపై, 112, 181, 1091, 1930, 1098, 1972 అను టోల్‌ఫ్రీ నెంబర్లు వినియోగించవలసిన సందర్భాలు గురించి ప్రత్యేకంగా వివరించారు. మహిళలకు భద్రత కల్పించేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు, ఆశ్రయం కల్పించేందుకు ఏర్పాటు చేయబడిన సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో అందించే సేవల గురించి విద్యార్థినిలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం ఎస్ఐ ఎం.అనిత, వారి బృందం సభ్యులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయించటం నేరం



బాపట్ల,నవంబర్ 18 :విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులు తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాలు, బడ్డీకొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో గంజాయి, సిగరెట్లు, పాన్, గుట్కా వంటి ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీసు అధికారులు ముమ్మరంగా తనిఖీ చేశారన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న 80 మందిపై %జూూూ% చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గడిచిన 5 నెలల నుండి 1558 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే క్రమంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే గంజాయి వంటి మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నవారు లేదా అక్రమంగా వాటిని విక్రయిస్తున్నవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేస్తే వారిపై %చీణూూ% చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1972, 112లకు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. %జూూూ% చట్టం ప్రకారం కేసులు నమోదుచేసినప్పటికీ విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే దుకాణాలను మున్సిపల్/పంచాయతీ శాఖల అధికారుల ద్వారా తొలగిస్తామని హెచ్చరించారు.

# వందేళ్ల నాటి ఆ స్టేషన్‌కు మహర్దశ.. రూ.40 కోట్లతో విమానాశ్రయం తరహాలో అభివృద్ధి

హైదరాబాద్: : సుమారు వందేళ్ల క్రితం నిర్మించిన మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. అమృత్ భారత్ పథకం కింద ఎంపికైన ఈ స్టేషన్‌ను విమానాశ్రయ తరహాలో ఆధునీకరిస్తున్నారు. రూ.40 కోట్లతో ఇక్కడ కొత్త భవనాలు, ఎక్స్‌లేటర్లు, లిఫ్టులు, ఫుట ఓవర్ బ్రిడ్జిలు వంటి ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. 8 నెలల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు..కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అమృత్ భారత్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పథకం వల్ల దేశంలోని ఎన్నో రైల్వే స్టేషన్లకు మహర్దశ పడుతోంది. సకల హంగులతో.. విమానాశ్రయాలకు ఏమాత్రం తీసిపోని విధంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో సుమారు 100 ఏళ్ల నాటి రైల్వే స్టేషన్‌ని అమృత్ భారత్ పథకం కింద ఎంపిక చేశారు. రూ.40 కోట్లతో స్టేషన్‌ని అభివృద్ధి చేయనున్నారు. ఇంతకు అది ఏ స్టేషన్ అంటే..సుమారు వందేళ్ల చరిత్ర ఉన్న మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. త్వరలోనే ఈ రైల్వే స్టేషన్ రూపురేఖలు మారబోతున్నాయి. విమానాశ్రయం తరహాలో ఇక్కడ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌ని అమృత్ భారత్ పథకం కింద ఎంపిక చేయడంతో.. ప్రస్తుతం ఇక్కడ అభివృద్ధి పనులు మొదలయ్యాయి. సుమారు రూ.40 కోట్లతో కొత్త నిర్మాణాలు మొదలుపెట్టారు. అయితే అప్పటి వరకు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడటం కోసం.. తాత్కాలికి భవనాల్లో రైల్వే సేవలు కొనసాగిస్తున్నారు. మహబూబ్‌నగర్ స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ రోజు రోజుకు పెరుగుతోంది. ప్రతి నిత్యం ఇక్కడ నుంచి 50 వరకు రైళ్లు పరుగులు తీస్తున్నాయి. అయితే పెరుగుతున్న రద్దీకి తగ్గట్టుగా ఇక్కడ సదుపాయాలు లేవు. దీంతో కేంద్ర ప్రభుత్వం రద్దీకి తగ్గట్టుగా ఇక్కడ వసతులు కల్పించాలని భావించి.. అమృత్ భారత్ రైల్వే




స్టేషన్ పథకం కింద దీన్ని ఎంపిక చేసింది. ఈక్రమంలో స్టేషన్‌లో పలు అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లు పూర్తి చేశారు. కొన్ని రోజుల క్రితమే కొత్త బిల్డింగుల నిర్మాణాలను ప్రారంభించారు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లలకు ఇబ్బంది కలగకుండా ఎక్స్‌లేటర్లు, లిఫ్టులను ఏర్పాటు చేయనున్నారు. టాయిలెట్స్‌తో పాటు రైల్వే శాఖకు సంబంధించిన అన్ని విభాగాల కోసం ప్రత్యేకంగా గదులు నిర్మించనున్నారు. అలానే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కూడా నిర్మించబోతున్నారు.

# ఒక్కసారి నాటితే 35 ఏళ్ల వరకు పంట.. ఎకరాకు రూ.3 లక్షల వరకు ఆదాయం, ఈ పంట గురించి తెలుసా..?



హైదరాబాద్: తెలంగాణలో రైతుల ఆదాయాన్ని పెంచేందుకు లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. ప్రతి సహకార సంఘం పరిధిలో కనీసం 100 ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు కోసం రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ పంట దీర్ఘకాలిక పంటతో ఎకరాకు రూ. 1.5 నుండి రూ. 3 లక్షల వరకు నికర ఆదాయం వస్తుందని చెప్పారు. తెలంగాణలో రైతుల ఆదాయాన్ని పెంచేందుకు లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. రైతుల ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, ప్రతి సహకార సంఘం పరిధిలో కనీసం 100 ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు కోసం రైతులను గుర్తించి, సాగు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో ఈ పంట సాగు.. ఎకరాకు అయ్యే ఖర్చు.. పంట పెట్టుబడి.. దిగుబటి వంటి అంశాలపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఆ వివరాలెంటో ఇప్పుడు తెలుసుకుందాం.ఆయిల్ పామ్ పంట అనేది దీర్ఘకాలిక పెట్టుబడి, అత్యధిక ఆదాయాన్నిచ్చే వాణిజ్య పంటలలో ఒకటి. ఇది ఎక్కువగా ఉష్ణమండల ప్రాంతాల్లో బాగా పెరుగుతుంది. ఆయిల్ పామ్ మొక్కలను సాధారణంగా 9 %ఇ% 9 మీటర్ల దూరంలో త్రిభుజాకార పద్ధతిలో నాటుతారు. ఈ పద్ధతిలో ఒక ఎకరానికి సుమారుగా 45 నుంచి 60 మొక్కలు అవసరమవుతాయి. మొక్కలు ఒకదానికొకటి పోటీ పడకుండా, సూర్యరశ్మిని సమృద్ధిగా పొందేందుకు ఈ త్రిభుజాకార పద్ధతిని అనుసరిస్తారు. సాగు ఖర్చుల విషయానికొస్తే.. పంటలో ముఖ్యంగా తొలి మూడు సంవత్సరాలు నిర్వహణ ఖర్చులు ఉంటాయి. ఆ తర్వాత నిర్వహణ, కోత ఖర్చులు ఉంటాయి. ఈ ఖర్చులు ప్రాంతం, కూలీల లభ్యతపై ఆధారపడి ఉంటాయి. మ్మొత్తంగా ఎకరాకు 80- 1 లక్ష వరకు ఖర్చవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ద్వారా ఆయిల్ పామ్ సాగుకు, ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్, మొక్కల కొనుగోలుకు అధిక సబ్సిడీలు అందిస్తాయి. కాబట్టి, రైతులు పెట్టే నికర పెట్టుబడి తక్కువగానే ఉంటుంది.ఆయిల్ పామ్ పంట 3వ లేదా 4వ సంవత్సరం నుంచి దిగుబడిని ఇవ్వడం ప్రారంభిస్తుంది. ఇది 30 నుంచి 35 సంవత్సరాల వరకు నిరంతరంగా దిగుబడిని అందిస్తుంది. ఏడాదికి దిగుబడి చూసినట్లయితే.. 3వ సంవత్సరంలో ఎకరాకు 2 - 3 టన్నులు వస్తుంది. టన్ను రూ.10 వేలు ఉన్నా.. రూ.20-30 వేలు ఆదాయం పొందొచ్చు. పంట వేసిన ఆరో ఏడాదికి దిగుబడి ఎకరాకు 15-30 టన్నులకు పెరుగుతుంది. అంటే ఆదా యం రూ.1.5-3 లక్షల వరకు ఉంటుంది. ఆయిల్ పామ్ తాజా పండ్ల గెలల ధరను ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లోని ముడి పామాయిల్ ధరతో అనుసంధానించబడి ఇది ఉంటుంది.నిర్వహణ ఖర్చులు పోగా.. ఎకరాకు సంవత్సరానికి సుమారుగా రూ. 1.5 నుంచి రూ.3 లక్షల వరకు నికర ఆదాయం లభిస్తుందని వ్యవసాయ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆయిల్ పామ్ పంటకు అత్యధికంగా నీరు అవసరం. సగటున రోజుకు 150-300 లీటర్ల నీరు అవసరం. అందుకే, దీని సాగుకు డ్రిప్ ఇరిగేషన్ తప్పనిసరి. అధిక ఉష్ణోగ్రత, అధిక తేమ ఈ పంటకు అనుకూలం. ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందు, తప్పనిసరిగా ఆ ప్రాంతంలో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉందో లేదో నిర్ధారించుకోవాలి. ఎందుకంటే కోసిన 24 నుంచి 48 గంటల్లోపు పండ్ల గెలలను ప్రాసెస్ చేయాల్సి ఉంటుంది. ఈ పంట ద్వారా సంవత్సరానికి ఖర్చులు పోగా, రైతులకు ఎకరానికి భారీగా ఆదాయం వస్తున్నందున రైతులను ఈ పంట సాగు వైపు మళ్లించాలని సర్కార్ సూచిస్తుంది.

# తిరుమల శ్రీవారి భక్తులకు రైల్వే శాఖ గుడ్‌న్యూస్.. ఆ రెండు స్టేషన్లలో తిరుపతి రైళ్లకు హాల్టింగ్

కరీంనగర్ : జిల్లా వాసులకు శుభవార్త. తిరుపతికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే కోరుట్ల, జగిత్యాల (లింగంపేట) స్టేషన్లలో పలు రైళ్లకు తాత్కాలికంగా హాల్టింగ్ సదుపాయం కల్పించింది. దీంతో ఉత్తర ప్రాంత ప్రయాణికులకు శ్రీవారి దర్శనం సులభతరం కానుంది. రైళ్ల సమయాలను గమనించి ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.కరీంనగర్ జిల్లా ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతికి వెళ్లే ప్రయాణికుల కోసం కోరుట్ల, జగిత్యాల (లింగంపేట) రైల్వే స్టేషన్లలో పలు రైళ్లకు తాత్కాలికంగా హాల్టింగ్ సదుపాయాన్ని కల్పించింది. ఈ నిర్ణయం వల్ల కరీంనగర్ జిల్లాలోని ఉత్తర ప్రాంత ప్రయాణికులకు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లడం మరింత సులభతరం కానుంది. ఈ విషయాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ అధికారిక ప్రకటనలో వెల్లడించారు.ఇప్పటికే జగిత్యాల స్టేషన్‌లో తిరుపతికి వెళ్లే ఒక రైలు ఆగుతుండగా.. తాజాగా కోరుట్ల స్టేషన్‌లో కూడా హాల్టింగ్‌కు అనుమతించారు. ఆయా స్టేషన్లలో ఈ రైళ్లు రెండు నిమిషాల పాటు ఆగేలా ఏర్పాట్లు చేశారు. ఈ రెండు స్టేషన్లలో ఆగే రైళ్లు, వాటి సమయాలను ప్రయాణికులు గమనించి, ఆ మేరకు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.నాందేడ్-ధర్మవరం ట్రైన్ నంబర్ 07189 ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి సాయంత్రం 4.30కి బయలుదేరి.. కోరుట్లలో రాత్రి 7.28 నుంచి 7.30 వరకు నిలుస్తోంది. జగిత్యాల రైల్వే స్టేషన్‌లో 7.58 నుంచి 8.00 వరకు ఉంటుంది. శనివారం సాయంత్రం 5 గంటలకు ధర్మవరం చేరుకుంటుంది.

ధర్మవరం - నాందేడ్ స్పెషల్ స్పెషల్ ట్రైన్ (నంబర్ 07190) ప్రతి ఆదివారం ఉదయం 5 గంటలకు బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 1.28 గంటలకు జగిత్యాల రైల్వే స్టేషన్‌కు వస్తోంది. కోరుట్ల రైల్వే స్టేషన్‌కు 1.58 నిమిషాలకు.. ఉదయం 7.30 వరకు నాందేడ్ స్టేషన్ చేరుకుంటుంది.

నాందేడ్-తిరుచానూర్ రైలు (ట్రైన్ నెంబర్ 07015) ప్రతి శనివారం సాయంత్రం 4.50కి నాందేడ్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరి.. కోరుట్ల రైల్వే స్టేషన్‌కు రాత్రి 7.58 నిమిషాలకు.. లింగంపేట రైల్వే స్టేషన్‌కు 8.38కి వస్తోంది. మరుసటిరోజు ఉదయం 11.30కి దాని గమ్యస్థానం చేరుకుంటుంది.

తిరుచానూర్- నాందేడ్ (ట్రైన్ నెంబర్ 07016) ప్రతి ఆదివారం రాత్రి 7.50కి తిరుచానూరు నుంచి బయలుదేరి జగిత్యాల స్టేషన్‌కు సోమవారం ఉదయం 9.50 నుంచి 10 గంటల వరకు ఆగుతోంది. కోరుట్ల స్టేషన్‌కు 10.28 ని.లకు.. సాయంత్రం 4 గంటల వరకు నాందేడ్‌కు చేరుకుంటుంది.

# ఆ రైతులందరికి డబ్బులు చెల్లించాల్సిందే.. ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి : గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన రైతులకు కౌలు చెల్లించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. భూములను స్వాధీనం చేసుకున్నాక, వాడుకున్నా, వాడుకోకపోయినా కౌలు చెల్లించాల్సిందేనని కోర్టు వ్యాఖ్యానించింది. సీఆర్‌డీఏను పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించిన ఏపీ హైకోర్టు.. ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే కర్నూలు విమానాశ్రయ నిర్వహణ బాధ్యతలు వీఎల్‌జీ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌కు అప్పగించారు. విజయ వాడ గన్నవరం విమానాశ్రయం విస్తరణ కోసం భూములు ఇచ్చిన రైతులకు కౌలు చెల్లించాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. కృష్ణా జిల్లా అజ్జంపూడి గ్రామంలో తమ భూములను గన్నవరం విమానాశ్రయం విస్తరణ కోసం భూసమీకరణ పథకం కింద ఇచ్చామని.. అయితే సీఆర్‌డీఏ, రాష్ట్ర ప్రభుత్వం తమకు వార్షిక కౌలు చెల్లించడం లేదని మన్నం కృష్ణమూర్తి, మరో ముగ్గురు హైకోర్టును ఆశ్రయించారు. భూసమీకరణ పథకం కింద గన్నవరం విమానాశ్రయం విస్తరణ కోసం భూములిచ్చిన రైతులకు వార్షిక కౌలు చెల్లించకపోవడాన్ని తప్పుపట్టింది




హైకోర్టు. భూములను ఒకసారి స్వాధీనం చేసుకున్నాక, వాటిని వాడుకున్నా, వాడుకోకపోయినా కౌలు చెల్లించాల్సిందేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో పూర్తి వివరాలు సమర్పించాలని సీఆర్‌డీఏను ఆదేశించిన న్యాయసా ్ధనం, విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. న్యాయ మూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు. ఇదే విషయంలో భూములు ఇచ్చిన ఇతర రైతులకు కూడా కౌలు చెల్లించాలని గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని పిటిషనర్ల తరపు న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు గుర్తుచేశారు. పిటిషనర్లకు కూడా వార్షిక కౌలు చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మరోవైపు కర్నూలు (ఓర్వకల్లు) విమానాశ్రయ నిర్వహణ బాధ్యతలు వీఎల్‌జీ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌కు అప్పగించారు. ఈ మేరకు వారికి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీఎల్‌జీ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌కు సంస్థకు ఏడాదికి రూ.3.49 కోట్లు చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎల్‌వోఏ జారీ చేయాలని ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థను ప్రభుత్వం ఆదేశించింది.జాతీయ మత్స్య కార సంఘం జాతీయ కమిటీ సభ్యులు ఈ నెల 29న బల్క్ డ్రగ్ పార్క్ సమస్యతో పాటు మత్స్యకారుల ఇబ్బందులను పరిశీలించేందుకు నక్కపల్లి మండలంలోని రాజయ్యపేటను సందర్శించనున్నారు. ఈ నెల 21న సందర్శన ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు రావడం, అనుమతుల ప్రక్రియ పూర్తి చేయడం కోసం 29కి వాయిదా వేశారు. న్యాయ సలహాదారుగా జి.కల్యాణ్, సంఘం రాష్ట్ర కార్యని ర్వాహక అధ్యక్షుడిగా పుట్టా గురు వెంకటేశ్వర్లును నియమించినట్లు తెలిపారు.

# ఏపీలో ఆ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లో.. దేశంలోనే తొలిసారి, అనుమతి వచ్చేసింది




అమరావతి : ఏపీలో దేశంలోనే తొలిసారిగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లో నడపడానికి అనుమతి లభించింది అన్నారు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ. జనవరి 12 నుంచి విజయవాడ-చెన్నై మధ్య నడిచే ఈ రైలు నరసాపురం వరకు నడుస్తుందన్నారు. గుడివాడ, భీమవరంలో కూడా ఈ రైలు ఆగుతుంది. ఈ కొత్త సేవలు ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని శ్రీనివాసవర్మ తెలిపారు. భీమవరం, ఆకివీడు స్టేషన్లలో లిఫ్టులు ఫిబ్రవరి నాటికి పూర్తవుతాయని కూడా క్లారిటీ ఇచ్చార్శు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను దేశంలోనే తొలిసారిగా ఏపీలో లూప్‌లైన్‌లో నడపడానికి అనుమతి లభించిందని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. ప్రస్తుతం విజయవాడ నుంచి చెన్నై మధ్య నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు.. జనవరి 12 నుంచి చెన్నై నుంచి నరసాపురం వరకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఇప్పటికే విజయవాడ నుంచి నడిచే వందేభారత్ రైలును నరసాపురం వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.. ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్లు చేసుకోవడంతో జనవరి నుంచి ఈ సేవలు ప్రారంభించాలని నిర్ణయించా రన్నారు.ఈ కొత్త రైలు సేవలు ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయన్నారు కేంద్రమంత్రి. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం జంక్షన్, ఆకివీడు రైల్వే స్టేషన్‌లలో లిఫ్టుల నిర్మాణ పనులు ఫిబ్రవరి నాటికి పూర్తవుతాయని తెలిపారు. నరసాపురం నుంచి అరుణాచలం వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను రెగ్యులర్‌గా నడపడానికి రైల్వే అధికారులు అనుమతి ఇచ్చారన్నారు. మరోవూపు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 15 మందికి రూ.13 లక్షల విలువైన చెక్కులను మంత్రి శ్రీనివాసవర్మ అందజేశారు.కేంద్రమంత్రి చెప్పిన లూప్‌లైన్ అంటే.. రైల్వే స్టేషన్ దగ్గర ప్రధాన రైలు మార్గానికి సమాంతరంగా చిన్న రైలు మార్గం ఉంటుంది.. దానినే లూప్ లైన్ అంటారు. ఈ లూప్‌లైన్‌తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రైల్వే స్టేషన్‌లో ఈ లైన్‌ల వల్ల ఎక్కువ రైళ్లను నిలిపే అవకాశం ఉంటుంది. ఎదురుగా ఒకే ట్రాక్‌పై వచ్చే రైళ్లు, వెనుక వైపు నుంచి వచ్చే రైళ్లకు దారి ఇవ్వొచ్చు. మెయిన్ రైల్వే లైన్లలో రద్దీని కూడా తగ్గించి.. రైళ్ల రాకపోకలు ఈజీగా ఉంటాయి. ఈ లూప్‌లైన్‌లను మళ్లీ మెయిన్ లైన్లకు కలుపుతారు. గూడ్స రైళ్లను కూడా తాత్కాలికంగా నిలపొచ్చు. ఈ లూప్ లైన్లు దాదాపు 750 మీటర్ల పొడవు ఉంటాయి. ఈ లూప్‌లైన్‌పై రెండు ఇంజన్లు సహా మొత్తం రైలును నిలపొచ్చు. రైల్వేశాఖ 1500 మీటర్ల పొడవు ఉండే లూప్‌లైన్‌లు ఏర్పాటు చేసే దిశగా అడగులు వేస్తోంది.చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ (నంబరు 20677/20678) నరసాపురం వరకు పొడిగించేందుకు ఇటీవల గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. 2026 జనవరి 12 నుంచి వందేభారత్ నరసాపురం వరకు వెళుతుంది. ఈ వందేభారత్ రైలు ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరుతుంది. ఆ తర్వాత రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి రైల్వే స్టేషన్ల మీదుగా విజయవాడకు ఉదయం 11.40కి చేరుతోంది. అయితే నరసాపురం వరకు నడుపుతుండటంతో షెడ్యూల్ కొంత మారింది. జనవరి 12వ తేదీ నుంచి ఈ వందేభారత్ గుడివాడ, భీమవరంలో కూడా ఆగుతుంది.. ఆ రోజుం నుంచి ఈ రైలు విజయవాడ నుంచి 11.45కి బయల్దేరి.. మధ్యాహ్నం 12.29కు గుడివాడ, 1.14కి భీమవరం, 2.10కి నరసాపురం వస్తుంది. ఈ రైలు తిరిగి మధ్యాహ్నం 2.50 గంటలకు నరసాపురంలో బయలుదేరుతుంది. అక్కడి నుంచి 3.19కి భీమవరం, సాయంత్రం 4.04కి గుడివాడ, 4.50కి విజయవాడకు చేరుకుని.. అక్కడి నుంచి సాయంత్రం 4.55 గంటలకు బయల్దేరి రాత్రి 11.45గంటలకు చెన్నై చేరుకుంటుంది.

# విశాఖవాసులకు ఆర్టీసీ బంపరాఫర్.. కేవలం రూ.100 మాత్రమే, ఇకపై 24 గంటలు

విశాఖపట్నం : విశాఖపట్నం వాసులకు ఏపీఎస్‌ఆర్టీసీ శుభవార్త. రూ.100తో 'ట్రావెల్ యాజ్ యూ లైక్' టికెట్ కొంటే 24 గంటల పాటు నగరంలో అపరిమితంగా ప్రయాణించవచ్చు. గతంలో రాత్రి 12 గంటలకు ముగిసే గడువును సడలించారు. ఈ సౌకర్యం నగరంలోని అన్ని ఆర్టీసీ బస్సులకు వర్తిస్తుంది. ప్రయాణికుల వివరాలు కండక్టర్‌కు అందించాలి. డబుల్ డెక్కర్ బస్సుల సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి.విశాఖపట్నంవాసులకు ఏపీఎస్‌ఆర్టీసీ బంపరాఫర్ ప్రకటించింది. ఇకపై రూ.100తో 'ట్రావెల్ యాజ్ యూ లైక్' టికెట్ కొనుగోలు చేస్తే.. నగర పరిధిలో 24 గంటల పాటు ఎన్నిసార్లు, ఎన్ని బస్సులు మారైనా ప్రయాణించవచ్చు. మధురవాడ డిపో మేనేజర్ ఈ విషయాన్ని తెలియజేశారు. గతంలో ఈ గడువు రాత్రి 12 గంటలకే ముగిసేది.. రాత్రి 11 గంటలకు టికెట్ తీసుకుంటే, కేవలం ఒక గంట మాత్రమే ప్రయాణానికి ఉపయోగపడేది. ఇప్పుడు ఈ సమయాన్ని సడలించారు.. ఉదాహరణకు ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు టికెట్ తీసుకుంటే.. మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు ఇది చెల్లుబాటు అవుతుంది. ఈ సౌకర్యం నగర పరిధిలో తిరిగే అన్ని ఆర్టీసీ బస్సులకు వర్తిస్తుంది. ఈ కొత్త నిబంధనతో తరచుగా



బస్సుల్లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇది ప్రయాణికుల ఖర్చును తగ్గించడమే కాకుండా, సమయాన్ని కూడా ఆదా చేస్తుంది.ఈ రూ.100తో 'ట్రావెల్ యాజ్ యూ లైక్' టికెట్ ఆర్టీసీ బస్సులో కండక్టర్ వద్ద తీసుకునే సమయంలో కొన్ని నిబంధనలు అమలు చేస్తున్నారు. కొనుగోలు చేసే ప్రయాణికులు కండక్టర్‌కు వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రయాణికులు వారి పేరు, మొబైల్ నంబర్, వయసు వంటి వివరాలు కూడా కండక్టర్‌కు తెలియజేయాల్సి ఉంటుంది. నగరంలో ఏ ప్రాంతం నుంచైనా 'కొత్త వలస, తగరపు వలస, లంకెలపాలెం తదితర ప్రాంతాల మధ్య.. సిటీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో రూ.100 టికెట్‌తో ప్రయాణం చేయొచ్చు' అని అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.ఇప్పటికే విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. 'హాఫ్ ఆన్ హాఫ్ ఆఫ్' పేరుతో ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు ప్రస్తుతం రెండు బస్సులు అందుబాటులోకి వచ్చాయి. ఈ డబుల్ డెక్కర్ బస్సులు ఉదయం ఆర్.కె.బీచ్ నుంచి బయలుదేరుతాయి.. మొత్తం 11 స్టాపుల్లో ఆగుతుంది. ఈ బస్సులో టికెట్ ధర రూ.500 నిర్ణయించగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రూ.250కు తగ్గించారు. ఈ బస్సుల్లో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 టికెట్ ధరగా నిర్ణయించారు. ఈ బస్సులు 'ఆర్‌కే బీచ్, టీయూ 142, కురుసురా మ్యూజియం, కైలాసగిరి, విశాఖ మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్, రుషికొండ వేంకటేశ్వరస్వామి దేవాలయం, తెన్నేటి పార్కు, తొట్లకొండ' మీదుగా నడుస్తాయి.. ఈ స్టాపుల్లో ఆగుతాయి. మొత్తం మీద విశాఖపట్నం వచ్చే పర్యాటకులతో పాటుగా నగరవాసులకు అటు ఆర్టీసీ బస్సులు, డబుల్ డెక్కర్ బస్సులు సేవలు అందిస్తున్నాయి.

# లారీని గుద్దిన కావేరి ట్రావెల్స్ బస్సు- నుజ్జు నుజ్జు



అమరావతి : రెండు తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలు బెంబేలెత్తిస్తోన్నాయి. గతంలో కర్నూలు వద్ద సంభవించిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 42 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. చేవెళ్ల వద్ద టీజీఎస్ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీ కొట్టిన ఘటనలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. ఆ తర్వాత కూడా రెండు తెలుగు రాష్ట్రాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే వస్తోన్నాయి. సురక్షితంగా గమ్యస్థానం చేరుతామనే గ్యారంటీ ప్రయాణికులకు లేకుండా పోయింది.ఈ పరిణామాల మధ్య తాజాగా- మరో ట్రావెల్స్ బస్సు రోడ్డు ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారిపై ఓవర్‌టేక్ చేసే క్రమంలో అదుపు తప్పింది. లారీనీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. మరికొందరికి స్వల్పంగా గాయాలయ్యాయి. అది కూడా కావేరి బస్సే కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలో ఈ తెల్లవారు జామున ఈ దుర్ఘటన సంభవించింది.20 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బయలుదేరిన కావేరి ట్రావెల్స్ బస్సు అది. విజయవాడ మీదుగా విశాఖపట్నం చేరుకోవాల్సి ఉంది. రాత్రి హైదరా బాద్ నుంచి బయలుదేరిన ఈ బస్సు మార్గమధ్యలో నందిగామ అన్నాసాగరం వద్ద ప్రమాదా నికి గురైంది. ఓ వాహనాన్ని ఓవర్ టేక్ చేసే సమయంలో ఈ ఘటన జరిగింది.లారీని వెనుక వైపు నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు ఎడమ వైపు భాగం మొత్తం నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డవారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని డాక్టర్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో అదే ప్రధాన ఆకర్షణ..



అమరావతి :తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ నెల 25వ తేదీ వరకు జరుగనున్నాయి. నేడు పెద్దశేషవాహనం, హంసవాహనం, 19న ముత్యపు పందిరి, సింహవాహనం, 20న కల్పవృక్ష వాహనం, హనుమంత వాహనం, 21న పల్లకీ ఉత్సవం, గజవాహనం, 22న సర్వభూపాల వాహనం, స్వర్ణ రథోత్సవం, గరుడవాహన సేవలను నిర్వహిస్తారు. 23 సూర్యప్రభ, చంద్రప్రభ వాహనం, 24న రథోత్సవం, అశ్వ వాహనం, 25న పంచమీతీర్థం ధ్వజావరోహణ కార్యక్రమాలు ఉంటాయి.ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయానికి వచ్చిన ఆయనను టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీ వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేదాశీర్వచనాలు పలికారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.తొలి రోజున పద్మావతి అమ్మవారు పరమ వాసుదేవుడి అలంకారంలో చిన శేషవాహనంపై దర్శనం ఇచ్చారు. భక్తులను కటాక్షించారు. ఈ వేడుక కన్నులపండువగా సాగింది. తెలంగాణ నుండి గుస్సాడి, బతుకమ్మ, చెక్కభజనలతో సాంస్కృతిక కార్యక్రమాలు వేలాదిమంది భక్తులను అలరించాయి. కళాకారులు ప్రదర్శించిన అందరినీ ఆకట్టుకున్నాయి. బతుకమ్మ పూలతో తిరుచానూర్ లో తెలంగాణ వాతావరణం కనిపించింది.తిరుపతి శ్రీవేంకటేశ్వర మ్యూజిక్ కాలేజీకి చెందిన విద్యార్థులు నుండి కత్తి నాట్యాన్ని ప్రదర్శిరంచారు. రాజమహేంద్రవరం నుండి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన నెమలి డ్యాన్స్ భక్తులను కట్టిపడేసింది. అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు కోలాటం, కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ నుండి సాంప్రదాయ పాఠశాల కళాకారులు దీపలక్ష్మీ నృత్యం, దాస సాహిత్య ప్రాజెక్టు నుండి విజయవాడ కు చెందిన కోలాటం, కర్ణాటక నుండి పద్మావతీ కల్యాణం భరత నాట్యం ఆకట్టుకున్నాయి.

# శేషాద్రి, సర్కార్ ఎక్స్ ప్రెస్ ప్రయాణికులకు గుడ్ న్యూస్

ప్రయాణికులకు మరింత మెరుగైన భద్రత, సౌకర్యాలను కల్పించడానికి దక్షిణ మధ్య రైల్వే అధికారులు చర్యలు తీసుకున్నారు. మొత్తం ఏడు ఎక్స్ ప్రెస్ రైళ్లకు అత్యాధునిక లింక్ హాఫ్‌మన్ బుష్ కోచ్ లను అమర్చనున్నారు. జనవరి 13 నుంచి 17 తేదీ మధ్య ఆయా రైళ్లకు ఈ బోగీలు అందుబాటులోకి రానున్నాయి. ఈ క్రమంలో స్లీపర్ క్లాస్ బోగీల సంఖ్య గణనీయంగా తగ్గడంపై ప్రయాణికుల నుండి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 17235/17236 ఎస్ఎంవీటీ బెంగళూరు- నాగర్‌కోయిల్, 17210/17209 కాకినాడ టౌన్- బెంగళూరు శేషాద్రి ఎక్స్‌ప్రెస్, 56305/56310 నాగర్‌కోయిల్- తిరువనంతపురం నార్త్ అన్‌రిజర్వ్‌డ్ ప్యాసింజర్, 17652/17651 కాచిగూడ- చెంగల్పట్టు, 17644/17643 కాకినాడ పోర్ట్- చెంగల్పట్టు సర్కార్ ఎక్స్‌ప్రెస్, 17653/17654 కాచిగూడ- పుదుచ్చేరి, 17655/17656 కాకినాడ పోర్ట్- పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ లకు జనవరి నుంచి ఈ ఎల్ హెచ్ బీ బోగీలు అందుబాటులోకి వస్తాయి.జర్మనీకి చెందిన లింకె హాఫ్మన్ బుష%ష్ట్ర% సంస్థ డిజైన్ చేసిన బోగీలు ఇవి. చెన్నై, పంజాబ్‌లోని కపుర్తలా, రాయ్‌బరేలీల్లో గల రైల్వే కోచ్ ఫ్యాక్టరీల్లో ఇవి తయారవుతాయి. ఐసీఎఫ్ రూపొందించిన బోగీలతో పోల్చుకుంటే ఈ ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు మరింత సౌకర్యంగా, విలాసవంతంగా ఉంటాయి. గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగానికి అనుగుణంగా ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు రూపొందాయి. యాంటీ టెలిస్కోపిక్, అడ్వాన్స్‌డ్ న్యుమాటిక్ బ్రేక్ సిస్టమ్, యాంటీ కొలిషన్ అవాయిడ్ సిస్టమ్ ఇన్- బిల్ట్‌గా ఉంటాయి ఇందులో.సాధారణ ఐసీఎఫ్ బోగీలతో పోల్చుకుంటే బరువు తక్కువ. లైట్ వెయిట్ మెటల్‌ను దీని తయారీలో వినియోగిస్తారు. 2022లో రైల్వేల్లో ఎల్‌హెచ్‌బీ కోచ్‌ల వినియోగం మొదలైంది. మొట్టమొదటిసారిగా కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, చెన్నై మెయిల్, సికింద్రాబాద్- తిరువనంతపురం మధ్య రాకపోకలు సాగించే శబరి ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లకు కు ఈ బోగీలను సమకూర్చారు. తాజాగా ఈ ఏడు రైళ్లకు ఈ బోగీలు అందుబాటులోకి రానున్నాయి.

# హైదరాబాద్ పిస్తా హౌస్, మెహఫిల్ రెస్టారెంట్లకు షాక్.. !

హైదరాబాద్: హైదరాబాద్ కు చెందిన ప్రముఖ బిర్యానీ రెస్టారెంట్లపై ఆదాయపు పన్ను శాఖ దాడులు సాగిస్తోంది. మొత్తం మూడు గ్రూప్ లకు చెందిన చైన్ రెస్టారెంట్లల్లో ఈ తెల్లవారు జాము నుంచీ ఈ సోదాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఆదాయపు పన్ను శాఖకు చెందిన మొత్తం ఎనిమిది టీమ్ లు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా కొన్ని కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు ప్రాథమికంగా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.పన్ను ఎగవేత ఆరోపణల నేపథ్యంలో ఐటీ అధికారులు ఈ దాడులు చేపట్టారు. కోట్ల రూపాయల అమ్మకాలకు సంబంధించిన పన్ను ఎగవేత జరిగిందని అనుమానంతో ఆదాయపు పన్ను శాఖ పరిశోధనా విభాగం మంగళవారం ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఇందులో పిస్తా హౌస్, షా గౌస్, మెహఫిల్ గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్స్‌కు చెందిన కార్యాలయాలు, నివాసాలు ఉన్నాయి. ఐటీ బృందాలు ఏకకాలంలో ఈ దాడులు చేపట్టాయి.హైదరాబాద్ లో మొత్తం 30 ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. మూడు బ్రాండ్లకు సంబంధించిన అనేక చోట్ల ఈ ఆపరేషన్లు జరిగాయని అధికారులు తెలిపారు. 2006లో ప్రారంభమైన మెహఫిల్ గ్రూప్.. ప్రస్తుతం హైదరాబాద్ అంతటా 15 బ్రాంచ్ లను నడుపుతోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో కూడా దీనికి బ్రాంచ్‌లు ఉన్నాయి. ఈ రెస్టారెంట్ చైన్ ఈ ఏడాదిలో కూడా కొత్త అవుట్‌లెట్లను తెరిచింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున పన్ను ఎగవేతకు పాల్పడిందనే ఆరోపణలను ఎదుర్కొంటోంది.పిస్తా హౌస్ పై కూడా ఇవే తరహా ఆరోపణలు ఉన్నాయి. 1997లో మహ్మద్ అబ్దుల్ మజీద్ దీన్ని స్థాపించారు. బిర్యానీ, హలీమ్ కు ఫేమస్ రెస్టారెంట్ ఇది. ఇప్పుడు అంతర్జాతీయ బ్రాండ్‌గా ఎదిగింది. దేశంలో పలు రాష్ట్రాల్లో పిస్తాహౌస్ రెస్టారెంట్లు ఉన్నాయి. అమెరికా, యూఏఈ, ఒమన్, కువైట్‌లలో కలిపి 44 స్టోర్లు కార్యకలాపాలు సాగిస్తోన్నాయి. దీని ప్రధాన కార్యాలయం పాతబస్తీ షాలిబండలో ఉంది. డైరెక్ట్ సేల్స్ తో పాటు ఆన్‌లైన్ ఆర్డర్లు, ఫ్రాంచైజీల ద్వారా కోట్ల రూపాయల మేర వ్యాపారం సాగిస్తోంది పిస్తా హౌస్.ప్రత్యే కించి హలీమ్ సీజన్‌లో అమ్మకాలు కోట్ల రూపాయలకు చేరుకుంటాయని అధికారులు పేర్కొన్నారు. షా ఘౌస్ రెస్టారెంట్‌పై కూడా ఐటీ అధికారులు సోదాలు చేశారు. గచ్చిబౌలి, ఓల్డ్ సిటీ సహా పలు ప్రాంతాల నుండి ఇది తన




కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఫుడ్-అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్ లలో కూడా దీనికి మంచి ఉనికి ఉందని అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో ఆర్థిక రికార్డులు, శాఖల వారీ లావాదేవీలు, ఇతర పత్రాలను పరిశీలించారు. పన్ను ఎగవేత ఆరోపణలపై తదుపరి దర్యాప్తు జరుగుతోందని అధికారులు వెల్లడించారు.

# మరోసారి పని గంటలపై మాట్లాడిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి! ఈ సారి ఏమన్నారంటే..

అమరావతి : ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణ మూర్తి గతంలో వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పడంతో అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అయితే ఇప్పుడు ఆయన మరోసారి పని గంటల గురించి ప్రస్తావించారు. చైనా ఎకానమీ గురించి మాట్లాడుతూ ఇండియా చైనాను దాటాలంటే యువత ఎలా పని చేయాలో వివరించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే...యువత వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పి సంచలనం సృష్టించిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి ఈసారి చైనాలో ఒకప్పుడు అమల్లో ఉన్న 9-9-6 పని విధానాన్ని గురించి ప్రస్తావించారు. దేశం వేగంగా అభివృద్ధి చెందాలంటే యువత ఎక్కువ గంటలు పనిచేయడం తప్పనిసరి అని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. చైనా అనుసరించిన కఠినమైన పనివిధానాల వల్లే ఆ దేశం చాలావేగంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. చైనాలో ఒకప్పుడు 9-9-6 అనే మోడల్ ను ఫాలో అయ్యేవాళ్లని, దానివల్లే ఆ దేశ ఎకానమీ చాలా వేగంగా డెవలప్ అయిందని చెప్పారు.

9-9-6 అంటే..

9-9-6 అంటే.. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వారానికి 6 రోజుల పాటు పనిచేయడం. ఒకప్పుడు చైనాలోని ఉద్యోగులు ఇదే నియమాన్ని ఫాలో అయ్యేవాళ్లు. ఈ



నియమం ప్రకారం పని గంటలు లెక్కేస్తే.. మొత్తం కలిపి వారానికి 72 గంటల పని అవుతుంది. దీంతో ఆయన మరోసారి 70 గంటల పని విధానాన్ని సమర్థించినట్టయింది. దేశంలోని వర్క్ కల్చర్ లో మార్పు అవసరమని చెప్పడానికి చైనా పని నియమమే ఉదాహరణ అని మరోసారి స్పష్టం చేశారు.

చైనాతో పోటీ పడాలంటే..

మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో భారత్ చైనాను అధిగమించగలదా అన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. అది సాధ్యమే కానీ, దానికి చాలా నిబద్ధత అవసరం అని చెప్పారు. ప్రస్తుతం చైనా ఎకానమీ మనకంటే ఆరు రెట్లు పెద్దదని. వారితో పోటీ పడాలంటే ప్రతి ఒక్కరూ అసాధారణంగా కృషి చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కంటే ముందు..

యువత వర్క్-లైఫ్ బ్యాలెన్స్ గురించి ఆలోచించే ముందు తమ కెరీర్‌ను నిర్మించుకోవడంపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని నారాయణ మూర్తి అన్నారు. ప్రతి పౌరుడు, ఉద్యోగి, రాజకీయ నాయకుడు, పారిశ్రామికవేత్త.. ఇలా ప్రతి ఒక్కరూ తమకు తాము హై స్టాండర్డ్స్ ను నిర్దేశించుకున్నప్పుడే భారత్ చైనాను అందుకోగలదు అని ఆయన అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ వారానికి 100 గంటలు పనిచేస్తారని కూడా గుర్తు చేశారు.

సోషల్ మీడియా రెస్పాన్స్

నారాయణ మూర్తి కామెంట్స్ పై మరోసారి సోషల్ మీడియాలో డిస్కషన్ మొదలైంది. నారాయణ మూర్తి వ్యాఖ్యలను కొందరు సమర్థిస్తుంటే మరికొందరు విమర్శిస్తు న్నారు. దేశంలో చాలామంది తక్కువ మౌలిక సదుపాయాలు, ఎక్కువ ఖర్చులతో జీవిస్తున్నారని కొందరు.. చైనా స్థాయిలో జీతాలు, మౌలిక సదుపాయాలు అందించిన తర్వాత పని గంటలపై మాట్లాడాలని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.

# ఏపీ గ్రామ, వార్డు సచివాలయాలకు మరో షాక్..! త్వరలో అమల్లోకి..!




అమరావతి :ఏపీలో గత వైసీపీ హయాంలో అమల్లోకి వచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఆశించిన స్థాయిలో ప్రజలకు సేవలు అందించలేకపోతోందని భావిస్తున్న కూటమి సర్కార్ తాజాగా పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపడుతోంది. ఇందులో భాగంగా సచివాలయాల వర్గీకరణ, ఉద్యోగుల విభజన, కొత్త సేవల జోడింపుతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇదే క్రమంలో ఇప్పుడు సచివాలయ ఉద్యోగుల పనితీరు మెరుగుపర్చడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మరో సంచలన నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు విషయంలో అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు పూర్తి స్థాయిలో సంతృప్తి లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల పనితీరును పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారుల్ని నియమిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రామ సచివాలయాలపై పర్యవేక్షణకు డిప్యూటీ ఎంపీడీవోల్ని నియమించబోతున్నారు. అలాగే వార్డు సచివాలయాలకు మున్సిపల్ అధికారుల్ని నియమి ంచనున్నారు.ఇప్పటికే గ్రామ సచివాల యాల్లో పర్యవేక్షకులుగా నియమించేందుకు వీలుగా రాష్ట్రంలో 660 మంది గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు, జడ్పీ మండల కార్యాలయాల్లో పరిపాలన అధికారులకు డిప్యూటీ మండల పరిషత్ అధికారులుగా ప్రమోషన్లు కూడా ఇచ్చారు. వీరిని గ్రామ సచివాలయాల పర్యవేక్షణకు నియమిస్తారు. ఇందుకోసం వీరిని డిప్యుటేషన్ పై సచివాలయాల శాఖకు బదిలీ చేయబోతున్నారు. అలాగే 123 మంది మున్సిపల్ శాఖలో ఉప, అదనపు కమిషనర్లను వార్డు సచివాలయాల్లో పర్యవేక్షణ అధికారులుగా డిప్యుటేషన్ పై తీసుకోనున్నారు..ఇలా గ్రామ, వార్డు స్థాయిలతో పాటు జిల్లా స్థాయిలోనూ పర్యవేక్షణ అధికారుల్ని నియమించబోతున్నారు. జిల్లా స్థాయిలో సచివాలయాల పర్యవేక్షణాధికారులుగా జడ్పీ సీఈఓలు, డిప్యూటీ సీఈఓలు, జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారుల్ని నియమిస్తారు. ఇందులో 70 శాతం పంచాయతీరాజ్ శాఖ నుంచి మరో 30 శాతం మున్సిపల్ శాఖ నుంచి డిప్యుటేషన్ పై సచివాలయాల శాఖ తీసుకుంటుంది. వీరిని ఈ నెలాఖరులోగా నియమించాలని ప్రభుత్వం ఆదేశాలు పంపుతోంది.

# ఒకేసారి ఏడు చోట్ల: బాంబు బెదిరింపులతో దద్దరిల్లిన ఢిల్లీ!

న్యూఢిల్లీ : ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపుల కలకలం రేగింది. ఎర్రకోట వద్ద పేలుడు జరిగిన కొద్ది రోజులకే మంగళవారం(నవంబర్ 18) ఐదు ఢిల్లీ కోర్టు కాంప్లెక్సులకు, రెండు సీఆర్పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి. ఈ ఘటనతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి.ఢిల్లీలోని పలు జిల్లా న్యాయస్థానాలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ అందడంతో అధికారులు అన్ని కోర్టు కాంప్లెక్స్‌లలో భద్రతను పెంచారు. పటియాలా కోర్ట్, సాకేత్ కోర్ట్, రోహిణి కోర్ట్, ద్వారకా కోర్టుతో సహా మొత్తం ఐదు ఢిల్లీ కోర్టులకు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఈ ఈ-మెయిల్‌ను "జైష్-ఎ-మహ్మద్" అనే పేరుతో పంపినట్లు సమాచారం. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ (%దీణూ%) సాకేత్ కోర్ట్ ప్రాంగణంలో ముందు జాగ్రత్త చర్యగా తనిఖీలు నిర్వహించింది. బెదిరింపుల నేపథ్యంలో సాకేత్ కోర్టులో మధ్యాహ్నం లంచ్ వరకు పనులను నిలిపివేశారు. లంచ్ తర్వాత పనులు తిరిగి ప్రారంభమవు



తాయని కోర్టు వర్గాలు వెల్లడించాయి. అధికారులు అప్రమత్తమై, అన్ని జిల్లా కోర్టుల్లో భద్రతా సిబ్బందిని హై అలర్ట్‌లో ఉంచి, ముందస్తు భద్రతా తనిఖీలను ముమ్మరం చేశారు.జిల్లా కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చిన రోజే.. రెండు సీఆర్పీఎఫ్ పాఠశాలలకు కూడా బెదిరింపు ఈ-మెయిల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ద్వారకా, ప్రశాంత్ విహార్‌లోని రెండు సీఆర్పీఎఫ్ పాఠశాలలకు ఈ బెదిరింపు ఈ-మెయిల్స్ అందాయి. ఎర్రకోట పేలుడు జరిగిన కొద్ది రోజులకే ఇన్ని ముఖ్యమైన ప్రాంతాలకు బెదిరింపులు రావడం ఢిల్లీలో మరోసారి భద్రతా ఆందోళనలకు దారితీసింది.ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో ఈ నెల 10న జరిగిన కారు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. నవంబర్ 10న సాయంత్రం వేళ, రద్దీగా ఉండే ప్రాంతంలో జరిగిన ఈ భయానక పేలుడులో సుమారు 13 మంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారు. జాతీయ దర్యాప్తు సంస్థ ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విచారణ ప్రారంభించింది. ఈ విచారణలో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# How a Sleepless Night Led to Survival: Hyderabad Man Escapes Saudi Bus Crash



Twenty four year old Hyderabad resident Mohammad Abdul Shoeb had trouble sleeping during a late night journey between Mecca and Madinah. While all other pilgrims on the bus rested, he shifted to a seat beside the driver to stay awake and chat, unaware that this decision would later mean the difference between life and death.A fast moving diesel tanker collided with the bus without warning. In the brief panic that followed, Shoeb and the driver managed to leap out through a window just moments before fire engulfed the vehicle. The flames spread so quickly that no one else could escape, and every other passenger died at the scene.Shoeb's family back home received a call soon after dawn. "We got a call from Shoeb at around 5.30 am, stating that he managed to escape from the tragedy, while all the others were caught in flames. We could not reach him later, as we received the information that he got admitted to the hospital," said relative Mohammed Tehseen, who waited anxiously at Haj House in Nampally for official updates.Shoeb lives in Natarajnagar Colony in Jhirrah under Asifnagar constituency and works in the private sector. He had travelled for Umrah with his parents Abdul Khadeer, 56, and Ghousiya Begum, 46, and was accompanied by his grandfather Mohammad Moulana along with three members of his uncle's family. Every one of them was among the victims."There were four others from the same area, who stayed back at Mecca. Soon after the accident, Shoeb called up one of them and informed them about the tragedy, in which he lost parents, grandfather and his uncle's family," Tehseen explained. Shoeb is currently being treated in the intensive care unit of a German Hospital in Madinah for injuries he sustained while jumping from the bus.One of the most deeply affected families belongs to 35 year old Syed Rashid, who is grappling with the news that 18 of his relatives were among the deceased. His father, 65 year old retired railway employee Shaik Naseeruddin, his mother, 60 year old Akhter Begum, his brother, sister in law and their three children were on the same bus. Sirajuddin, who lived in the United States with his wife Sana, 40, also lost their three children. Relatives Amina Begum and her daughter, Shameena Begum and her son, and Rizwana Begum and her two children were also on the list of casualties."When I saw them off at the Hyderabad airport on November 9 for the Umrah pilgrimage, I never imagined that I would be seeing them for the last time. I told them not to travel together, especially with children. But they did not listen. At least some of them would have survived, had they heeded to my advice," he said with visible pain, speaking from Vidyanagar near the CPI(M) Marx Bhavan.Another grieving relative said he was told all five members of his family had died. "When I got the information from the authorities that all people present in the bus died, I was shocked. I request the government to make proper arrangements to bring the bodies to India," he appealed.Distressed groups kept gathering at Haj House and travel offices seeking confirmed lists, photos, or even unofficial leads. What began as a spiritual journey has forced entire neighbourhoods in Hyderabad into mourning, fear and confusion.A representative from Al Meena Travel Agency at Bazarghat said that at least 20 of the passengers had booked through their firm on November 9. "After the prayers at Mecca, 16 of them were returning to Madina in the bus. Their whereabouts are not known," he said earlier, before authorities formally confirmed that no one except Shoeb and the driver survived.

# Bangladesh Seeks Sheikh Hasina's Extradition from India, Cites "Highly Unfriendly Act" After Death Sentence



Bangladesh has formally asked India to hand over former Prime Minister Sheikh Hasina, who was recently sentenced to death by the International Crimes Tribunal. She has been living in India after being ousted from power during student led protests last year.The Bangladesh foreign ministry sent a written communication to the Indian government calling Hasina a "fugitive accused" and requested her extradition in line with the bilateral extradition agreement. The letter stated that it was an "obligatory responsibility" for India to support her return in view of the tribunal ruling. The note further said, "Providing refuge to these individuals, who have been convicted of crimes against humanity, by any other country would be a highly unfriendly act and a disregard for justice".The ministry cited the verdict that found both Sheikh Hasina and former interior minister Asaduzzaman Khan Kamal guilty. The tribunal also held former Inspector General of Police Chowdhury Abdullah Al Mamun guilty of committing "crimes against humanity".Sheikh Hasina was forced out of power after intense student led demonstrations that shook Bangladesh in July last year. The protests escalated into a nationwide uprising that culminated in the collapse of her government and her exit from the country in August. Since then she has been living in India. Her son Sajeeb Wazed earlier confirmed that she was staying in a secure location in Delhi under Indian protection.Hasina had previously conveyed her appreciation to the people of India for sheltering her, saying, "I must add that I am deeply grateful to the Indian people for providing me with a safe haven this past year". She declined to comply with a court order instructing her to return to Bangladesh for trial proceedings.Following the death sentence ruling, Sheikh Hasina dismissed the accusations and called the tribunal's actions politically influenced. She claimed the process was led by an "unelected government with no democratic mandate" and insisted that the judgment was biased. She stated that the tribunal order was made by a "rigged tribunal established and presided over by an unelected government with no democratic mandate".In her written remarks, she said, "They are biased and politically motivated. In their distasteful call for the death penalty, they reveal the brazen and murderous intent of extremist figures within the interim government to remove Bangladesh's last elected prime minister, and to nullify the Awami League as a political force".The tribunal found her guilty on three grounds including incitement, ordering killings and failing to prevent abuses during the July crackdown. The judgment arrives just months before Bangladesh prepares for its next national election scheduled for February 2026.

# Top Maoist Leader Madvi Hidma, Responsible For 26 Attacks, Killed In Andhra Pradesh



Prominent Maoist leader Madvi Hidma, who had led 26 armed attacks against security forces, was shot dead in Andhra Pradesh's Alluri Sitarama Raju district on Tuesday.The encounter resulted in the deaths of six Maoists, including Hidma and his wife. Hidma had a bounty of Rs 50 lakh on his head.Hidma's involvement in significant attacks included the 2010 Dantewada incident, the 2013 Jhiram Valley massacre, and the 2021 Sukma-Bijapur encounter. His strategic skills in guerrilla warfare made him a formidable adversary for security forces.The operation to neutralise Hidma was initiated after intelligence reports indicated Maoist movements near the Andhra Pradesh-Chhattisgarh-Odisha border. District Superintendent of Police Amit Bardar confirmed that four men and two women were killed during the exchange of gunfire.It may be recalled that Hidma's mother, Madvi Punji, publicly had appealed to her son to abandon the armed struggle and surrender, last week. The development comes a week after her meeting with Chhattisgarh Deputy Chief Minister Vijay Sharma in Sukma.Hidma was born in Sukma, Chhattisgarh, in 1981. He led the People's Liberation Guerrilla Army (PLGA) – Battalion No 1. He was also the youngest member of the Central Committee of CPI (Maoist) and the only tribal from Bastar to join it. His military tactics and jungle terrain expertise made him highly dangerous.Home Minister Amit Shah praised the security forces for their success in eliminating Hidma. Shah had set a deadline for November 30 to neutralise him as part of an anti-Maoist campaign. The minister aims to eradicate Maoism from India by March 31, 2026.The encounter also claimed the life of Hidma's second wife, Raje (Rajakka), along with his bodyguards. This operation underscores ongoing efforts to dismantle Maoist activities in affected regions.Hidma's death is seen as a crucial step towards reducing Maoist influence in India. It highlights the persistent efforts by security forces to ensure national safety and stability.

# Shocking Facts In iBomma Ravi Case: What's Up?



The shocking set of events are pertaining to the iBomma Ravi arrest are grabbing all the attention on social media now. There is a lot of debate happening on this matter, and let us have a look into the same.Bomma Ravi's case has revealed a major piracy network that ran for many years. Investigators say Ravi had the personal data of nearly fifty lakh subscribers because he created an app and asked people to install it.Through that app he could access their information and there is a belief that he tried to sell that data. He started the iBomma platform in twenty nineteen and bought one hundred domains.He placed servers in the Netherlands and other countries to avoid local action. Officials also found that he used thirty five bank accounts for his money flow.Ravi is from Vizag but he lived in Maharashtra under the name Prahlad. He even took a driving licence and a PAN card with that identity. He also managed to get Caribbean Island citizenship and travelled to many countries including France Dubai and Thailand.His piracy network extended to the United States and the Netherlands and he shared movies on Telegram as well. He operated sixty six mirror websites and stored more than twenty one thousand movies from old classics like God Father to new releases like OG. Police estimate that he earned more than twenty crore. They have already seized three crore in cash.

# Former CP Anand Clarifies On Balayya Controversy!




It is already on that former Commissioner of police of Hyderabad city, Anand landed in a controversy after his earlier social media activity where he funnily reacted to a post on Nandamuri Balakrishna went viral.Incidentally, the former Commissioner has reacted on this matter now, as he stated, he had apologised to Balakrishna, for what had happened.Just for one emoji, put almost two months ago , I notice fans of Balaiah garu and his critics , getting into a fight with each other and targeting me in the process.Because of lack of time , I used to have a handler of my social media to post various events of the city , cases and other issues on X and insta, Anand stated a short while back.Anand stated that it was his social media manager who created this controversy in the first place. "After the press meet on Sept 29 th on this issue , he posted an emoji in reply to a post on Balaiah garu , which was totally unnecessary. He was not supposed to do that . I had no knowledge of it till date."“Upon coming to know about this controversy, I deleted that post and found out details and also messaged Balaiah garu as I know him for several decades now and also apologised if it hurt him in any way . I have grown up watching and enjoying movies of Balaiah garu , Chiranjeevi garu , Venkatesh garu, Nagarjuna garu and have great respect and friendship with all of them." The former CP stated.

# Mass Layoff Emails Shaking USA!



The United States administration under Donald Trump has been largely volatile and unpredictable with their policies and procedures. They've now started to impose unforeseen conditions with regard to employment conditions as well.US companies are increasingly laying off employees through mass emails and group messages, signaling a major shift in how layoffs are being handled across the corporate sector.According to reports, several American firms are choosing large-scale automated emails, prerecorded messages, or audio-only conference calls instead of personal meetings. This method is becoming common as companies look for faster and more controlled ways to execute major workforce reductions.Recent examples show employees receiving layoff notices early in the morning through bulk emails, sometimes without any prior indication.A few workers shared online that the messages looked like they were generated by AI tools, making the process feel even more impersonal. Industry analysts say this shift is driven by cost pressures, efficiency needs, and the desire to handle large layoffs uniformly.The trend has grown especially visible in the tech sector, where thousands of jobs have been cut in recent months.Companies believe this approach reduces logistical challenges and avoids emotional disruptions inside offices.However, the method has sparked widespread criticism across employee groups and social platforms. Many feel that mass-email layoffs show a lack of human sensitivity, even though the practice continues to expand due to its speed and simplicity.

# The Trump Effect: US Schools Declining!



The effects of the Donald Trump administration in the United States have been largely attributed to the changing migration and economic situation in the country. The latest development are suggesting that the school system in United States is declining due to the Trump effect.

According to the latest reports, the schools across the United States are seeing a major drop in the number of students coming from immigrant families.Many families are leaving the country or avoiding public schools because they are worried about immigration checks and strict rules. In some places, the number of new immigrant students has fallen sharply.For exa mple, in the Miami Dade district, newcomer enrollment dropped from more than twenty thousand to only about two thousand five hundred. This sudden fall has created a large financial loss for the district. Several other regions, including Denver, Houston, northern Ala bama, Chicago suburbs, and parts of Massachusetts, are facing similar problems.Some schools have even closed special programs meant for newcomer students because very few children are joining.Teachers say that this situation is affecting children in many ways. Students are not only missing lessons but also losing chances to make friends, share cultures, and receive emotional support.The effect is also visible in colleges. The number of foreign students is falling, especially from India. Many Indian students are now choosing Canada, Australia, and Europe because companies in the United States are no longer offe ring enough work visa opportunities.


# IT Raids On Hyderabad Biryani Joints: What's Up?



Hyderabad is largely famous for its biryani culture, and we have several legendary and iconic biryani joints across the city. Now the latest development are suggesting that these biryani joints at the radar of the IT department.The Income Tax Investigation Wing, Hyderabad Unit, on Tuesday carried out searches across three of the city's most popular biryani restaurant chains on suspicion of large-scale tax evasion involving sales worth several crores of rupees. Teams searched the offices and residences linked to Pista House, Shah Ghouse and the Mehfil Group of Restaurants. According to officials, the operations covered multiple locations associated with all three brands. Mehfil, which began operations in 2006, now runs 15 branches across Hyderabad and also has a presence in the United Arab Emirates. Searches were also conducted at Shah Ghouse, which operates from multiple locations including Gachibowli and the Old City. Officials indicated that the restaurant has a significant footprint on major food-aggregator platforms as well.The investigation teams examined financial records, branch-wise transactions and other documents as part of the suspected tax-evasion probe. With the IT department, doing such coordinated rides on these biryani joints and interesting scenario is coming up as people are wondering what could be the consequences of the same.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# అందుకే ఐపీఎల్ కెప్టెన్సీ వద్దంటున్నా.. స్టార్ క్రికెటర్



అంతర్జాతీయ క్రికెట్‌తో పోలిస్తే ఐపీఎల్‌లో కెప్టెన్సీ ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 33 ఏళ్ల కేఎల్ రాహుల్ గతంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు సారథ్యం వహించిన సమయంలో వివాదాస్పదంగా మారారు. ముఖ్యంగా 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై భారీ ఓటమి తర్వాత ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకాతో మైదానంలోనే వాదనకు దిగిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. 2024 సీజన్ తర్వాత రాహుల్ లక్నో నుంచి వైదొలగడం గమనార్హం.'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' కోసం జతిన్ సప్రూతో మాట్లాడుతూ.. ఐపీఎల్ కెప్టెన్లు నిరంతరం విపరీతమైన ఒత్తిడిలో ఉంటారని కేఎల్ రాహుల్ వెల్లడించారు. క్రీడా నేపథ్యం లేని యజమానుల స్థాయిలోనూ నిర్ణయాలను వివరించాల్సి రావడం చాలా కష్టమని ఆయన అన్నారు."ఐపీఎల్‌లో కెప్టెన్‌గా నాకు కష్టంగా అనిపించింది ఏంటంటే... మీటింగ్స్, రివ్యూలు చాలా ఎక్కువ అవసరం అవుతాయి, అంతేకాకుండా యజమానుల స్థాయిలో కూడా నిర్ణయాలకు వివరణ ఇవ్వాల్సి రావడం." గురించి కేఎల్ రాహుల్ మాట్లాడారు. "ఐపీఎల్ ముగిసే సమయానికి 10 నెలల అంతర్జాతీయ క్రికెట్ ఆడిన తర్వాత కంటే కూడా నేను మానసికంగా, శారీరకంగా ఎక్కువగా అలసిపోయాను అని గ్రహించాను," అని రాహుల్ పేర్కొన్నారు.ఐపీఎల్‌లో తరచుగా ఎదురయ్యే ప్రశ్నల గురించి కేఎల్ రాహుల్ వివరిస్తూ క్రీడా నేపథ్యం లేని వ్యక్తులకు వివరించడం కష్టమని తెలిపారు.' 'కోచ్‌లు, కెప్టెన్లను నిరంతరం చాలా ప్రశ్నలు అడుగుతారు. ఒక దశ దాటాక అది విచారణలా అనిపిస్తుంది- 'ఎందుకు ఈ మార్పు చేశారు? అతన్ని ఎందుకు ఆడిస్తున్నారు? మన బౌలర్లు ఎందుకు స్పిన్ చేయించలేకపోతున్నారు? ప్రత్యర్థి 200 పరుగులు చేస్తే మనం 120 కూడా ఎందుకు చేయలేకపోయాం?' లాంటి ప్రశ్నలు వస్తాయి." అని అన్నారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటి ఒత్తిడి ఉండదని కేఎల్ రాహుల్ వివరించారు. ఎందుకంటే అక్కడ కోచ్‌లు, సెలెక్టర్లకు ఆట సూక్ష్మ నైపుణ్యాలు తెలుసన్నారు. "సంవత్సరం పొడవునా మమ్మల్ని ఈ ప్రశ్నలు అడగరు, ఎందుకంటే కోచ్‌లకు ఏమి జరుగుతుందో తెలుసు. మీరు కేవలం కోచ్‌లకు,సెలెక్టర్లకు మాత్రమే జవాబు చెప్పాలి. వారంతా క్రికెట్ ఆడిన వారే, ఆటను అర్థం చేసుకుంటారు" అని రాహుల్ అన్నారు. కేఎల్ రాహుల్ చివరిగా ఒక ముఖ్యమైన విషయాన్ని చెప్పారు: "మీరు ఎన్ని పనులు చేసినా, ఎన్ని బాక్సులను టిక్ చేసినా, క్రీడల్లో ఏదీ విజయాన్ని హామీ ఇవ్వదు. క్రీడా నేపథ్యం లేని వ్యక్తులకు ఇది వివరించడం కష్టం." అని కేఎల్ రాహుల్ స్పష్టం చేశారు.కేఎల్ రాహుల్ లక్నో జట్టు మూడు సీజన్లు కెప్టెన్‌గా వ్యవహరించిన తర్వాత 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే అక్కడ అతను కెప్టెన్సీ తీసుకోలేదు. అద్భుతమైన సీజన్ తర్వాత 2026 ఐపీఎల్ వేలానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని రిటైన్ చేసుకుంది.

# టెస్ట్ క్రికెట్‌ను ఖూనీ చేస్తున్నారు.. స్టార్ క్రికెటర్ సంచలనం!

: కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా ఎదుర్కొన్న పరాజయంపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా 93 పరుగులకే కుప్పకూలడంపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి ర్యాంక్ టర్నర్లను తయారు చేస్తూ టెస్ట్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేస్తున్నారని జట్టు యాజమాన్యంపై మండిపడ్డారు .దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. "టెస్ట్ క్రికెట్‌కు %=్యూ% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు" అని ఆరోపించారు.ఇలాంటి పిచ్‌లపై ఆడటం వల్ల ఆటగాళ్లు ఏ మాత్రం ఎదగరని హర్భజన్ అభిప్రాయపడ్డారు. మీరు గానుగెద్దులా ఒకేచోట తిరుగుతున్నారే తప్ప ముందుకు వెళ్లడం లేదని భజ్జీ మండిపడ్డారు. బ్యాటర్లకు పరుగులు ఎలా చేయాలో కూడా తెలియని విధంగా పిచ్‌లను తయారుచేస్తున్నారని అన్నారు. నైపుణ్యంతో కాకుండా పిచ్ వల్లే వికెట్లు పడుతుంటే.. సమర్థుడైన బౌలర్‌కు, బ్యాటర్‌కు తేడా ఏముంటుందని ఆయన ప్రశ్నించారు.తొలి టెస్టులో రెండో రోజే 15 వికెట్లు పడటం, మూడో రోజు రెండు సెషన్లలోపే మ్యాచ్ ముగియడంతో పిచ్‌పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. అయితే మ్యాచ్ అనంతరం భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. తమకు కావాలనే ఇలాంటి పిచ్‌ను సిద్ధం చేసుకున్నామని అంగీకరించడం గమనార్హం. గంభీర్ ఈ వ్యాఖ్యలు చేయడంపై ఇప్పుడు మరింత దుమారం రేగుతోంది. ఈ క్రమంలో ఇలాంటి పిచ్‌లపై ఆడటం వల్ల ఆటగాళ్ల నైపుణ్యం పెరగదని హర్భజన్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మూడు రోజుల్లోనే మ్యాచ్ ముగియడంతో పిచ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి.

# మళ్లీ ట్రెండింగ్‌లో పాత బూతు సినిమా...!



సెన్సార్ బోర్డ్‌ను సవాల్ చేసి 2017లో థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ఉమందుకు వచ్చిన ఎ రేటెడ్ మూవీ 'లిప్‌స్టిక్ అండర్ మై బుర్ఖా'. ఈ సినిమా విడుదల సమయంలో కాస్త హడావిడి నడిచింది. థియేటర్‌లో విడుదల కావడం సాధ్యం కాకపోవచ్చు అని ఆ సమయంలో చాలా మంది అన్నారు. సినిమాలో సెన్సిబుల్ కంటెంట్ ఎక్కువగా ఉంది, అందుకే ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేయడం సాధ్యం కాకపోవచ్చు అని చాలా మంది భావించారు. కానీ చిత్ర యూనిట్ సభ్యులు సెన్సార్ బోర్డ్ తో పోరాటం చేసి మరీ సినిమాను థియేట్రికల్ రిలీజ్ అయ్యే విధంగా చేశారు. సినిమా సెన్సార్ కార్యక్రమాలకు ఎదురైన ఇబ్బందులు ఆ సమయంలో జాతీయ స్థాయిలో చర్చ జరిగింది. ఒక సినిమా సెన్సార్ గురించి ఆ స్థాయిలో చర్చ జరగడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. సోషల్ మీడియాలోనూ ఆ సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరిగింది.లిప్‌స్టిక్ అండర్ మై బురా? సినిమా థియేటర్ లో ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేదు. అయితే ఓటీటీలో మాత్రం సినిమాకు మంచి వ్యూస్ లభించాయి. అమెజాన్ ప్రైమ్ లో సినిమా స్ట్రీమింగ్ అయింది. ప్రస్తుతం సినిమాను అమెజాన్ ప్రైమ్ ఉచితంగానే అందుబాటులో ఉంచింది. ఇప్పుడు మరింత మంది ప్రేక్షకులకు చేరువ చేయడం కోసం జియో హాట్ స్టార్ లోకి ఈ సినిమా వచ్చేసింది. కొత్తగా ఈ సినిమాను జియో హాట్ స్టార్ స్ట్రీమింగ్ చేస్తుండటంతో మళ్లీ ట్రెండ్ అవుతోంది. ఈ సినిమా గురించి మళ్లీ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. కొందరు కొత్త ప్రేక్షకులు ఇప్పుడు సినిమాను చూసి, కొత్త ఫీల్ ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ రొమాంటిక్ డ్రామాను ఏడు ఏళ్ల తర్వాత కూడా ప్రేక్షకులు ఆస్వాదించడం ఆశ్చర్యంగా ఉందని సోషల్ మీడియాలో కొందరు కామెంట్స్ రాస్తున్నారు.అలంకార శ్రీవాస్తవ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాను ప్రకాష్ ఝా నిర్మించారు. నిర్మాతగా ఆయనకు ఈ సినిమా అప్పుడు కాస్త ఇబ్బంది పెట్టినా ఇప్పుడు డబ్బులు తెచ్చి పెడుతోందని అంటారు. ఈ సినిమాలో రత్న పాఠక్, కొంకన సేన్ శర్మ, అహానా కుమ్రా, ప్లాబితా బోర్తాకూర్, సుశాంత్ సింగ్, సోనాల్ ఝా, విక్రాంత్ మాస్సే, శశాంక్ అరోరా, వైభవ్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. జీవితంలో ఒత్తిడితో నలిగి పోయే ఆడవారు కొత్త జీవితం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేశారు అనేది ఈ సినిమా కథాంశం. ఆ నలుగురు స్వేచ్ఛే జీవితంలో అడుగు పెట్టడం కోసం చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత జరిగే సంఘటనలు ఈ సినిమాలో చూపించారు. శృతి మించిన రొమాంటిక్ సీన్స్ తో పాటు, బూతు డైలాగ్స్, ఇబ్బంది పెట్టే విధంగా అశ్లీల సన్నివేశాలు ఫ్యామిలీ ఆడియన్స్‌కి దూరంగా ఉంటే, యూత్ ను మాత్రం ఆకర్షిస్తోంది. ఈ బూతు సినిమా ఇప్పుడు జియో హాట్ స్టార్ లో అందుబాటులో ఉండటంతో మరింత మంది ప్రేక్షకులు చూసే అవకాశం ఉంది. గతంలో చూసిన వారు మాత్రమే కాకుండా కొత్త వారు సైతం మళ్లీ జియో హాట్ స్టార్ ద్వారా ఈ సినిమాను చూస్తారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అమెజాన్ తో పోల్చితే జియో హాట్ స్టార్ కి ఎక్కువగా ప్రేక్షకుల రీచ్ ఉంటుంది. పైగా సినిమా గురించి మరోసారి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతూ జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది అంటూ వార్తలు వస్తున్న కారణంగా మరోసారి ఈ సినిమా సోషల్ మీడియాలో మాత్రమే కాకుండా కొత్త సినిమాల రేంజ్ లో జియో హాట్ స్టార్‌లో కూడా ట్రెండ్ అయ్యే అవకాశాలు లేకపోలేదు అంటూ నెటిజన్స్, సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జియో హాట్ స్టార్ లో ఈ సినిమాకు అత్యధిక వ్యూస్ వచ్చినా ఆశ్చర్యం లేదు.

# బాలయ్య రాజ్యంలో మరోసారి నయన్ 'క్వీన్'




నందమూరి బాలకృష్ణ, గోపిచంద్ మలినేని కాంబోలో రాబోతున్న '%చీదీఖ%111' నుంచి నిన్న వచ్చిన పోస్టర్ పెద్ద సస్పెన్స్‌ను క్రియేట్ చేసింది. యుద్ధభూమి బ్యాక్‌డ్రాప్‌లో, ఒక పవర్ఫుల్ రాణి చాప్టర్ ఓపెన్ అవుతుందని ప్రకటించడంతో, ఆ క్వీన్ ఎవరాని ఫ్యాన్స్ మధ్య పెద్ద చర్చ మొదలైంది.ఆ సస్పెన్స్‌కు ఈరోజు తెరపడింది. లేడీ సూపర్ స్టార్ నయనతార పుట్టినరోజు సందర్భంగా, ఆమెనే ఆ 'క్వీన్' అని మేకర్స్ అఫీషియల్‌గా రివీల్ చేశారు. ఈ అనౌన్స్‌మెంట్ కోసం ఒక పవర్ ఫుల్ మోషన్ పోస్టర్‌ను కూడా వదిలారు. ఇది చూస్తుంటే, గోపిచంద్ మలినేని ఈసారి తన రెగ్యులర్ మాస్ ఫార్ములాను పక్కనపెట్టి, ఒక భారీ పీరియడ్ డ్రామాను ప్లాన్ చేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది.మోషన్ పోస్టర్‌లో, "గాడ్ ఆఫ్ మాసెస్, ది క్వీన్ మరోసారి కలుస్తున్నారు" అనే ట్యాగ్‌లైన్‌తో, బాలయ్య, నయన్‌లది హిట్ కాంబో అని హింట్ ఇచ్చారు. "ది క్వీన్ జాయిన్స్ ది ఎంపైర్" అంటూ నయనతార వారియర్ లుక్‌ను కూడా పరిచయం చేశారు. పాతకాలపు మ్యాప్, అగ్నికీలల మధ్య, యుద్ధభూమిలో నిల్చున్న నయన్ పోస్టర్ సినిమా జానర్‌పై ఒక క్లారిటీ ఇచ్చింది.నయనతారను "సముద్రపు ప్రశాంతత, తుఫాను యొక్క ఉగ్రత" రెండూ కలగలిపిన రాణిగా అభివర్ణించారు. దీనికి "హిస్టారికల్ రోర్ లోడింగ్" అనే ట్యాగ్‌ను జోడించడంతో, ఇది పక్కా చారిత్రక యాక్షన్ డ్రామా అని ఫిక్స్ అవ్వొచ్చు. బాలయ్య, నయనతార కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో స్పెషల్ క్రేజ్ ఉంది. గతంలో వీరిద్దరూ 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జై సింహా' లాంటి సినిమాలతో హిట్స్ కొట్టారు.ఈ అప్‌డేట్‌తో పాటు మేకర్స్ మరో రెండు కీలక విషయాలను కూడా ప్రకటించారు. ఈ మెగా ప్రాజెక్ట్ పూజా కార్యక్రమం ఈ నెల, నవంబర్ 26న గ్రాండ్‌గా జరగనుందని తెలిపారు. అంతేకాదు, మిగతా నటీనటుల వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని చెప్పడంతో, ఈ సినిమాలో మరికొంతమంది పెద్ద స్టార్లు కూడా ఉండబోతున్నారని తెలుస్తోంది.'వీరసింహారెడ్డి' లాంటి మాస్ హిట్ తర్వాత, అదే కాంబోలో ఇలాంటి హిస్టారికల్ డ్రామా రానుండటంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ సినిమా, బాలయ్య కెరీర్‌లో మరో డిఫరెంట్ సినిమాగా నిలిచేలా కనిపిస్తోంది.

# సీనియర్ స్టార్.. రిస్క్ అని తెలిసినా సరే..?



సీనియర్ స్టార్ హీరో యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కొన్నాళ్లుగా సరైన సక్సెస్ లు లేక సతమతమవుతున్నారు. దాదాపు కెరీర్ అయిపోయింది అనుకునే టైం లో ఆయన మళ్లీ కొన్ని స్పెషల్ పాత్రల్లో సర్ ప్రైజ్ చేస్తున్నారు. శర్వానంద్ హీరోగా వస్తున్న బైకర్ సినిమాలో రాజశేఖర్ ఫాదర్ రోల్ లో నటిస్తున్నారని తెలిసిందే. ఈ సినిమాలో ఆయన రోల్ సర్ ప్రైజ్ చేస్తుందని టాక్. ఇదే కాకుండా మరోసారి రాజశేఖర్ సోలో సినిమా ఒకటి చేస్తున్నారు. ఆల్రెడీ తమిళంలో సూపర్ హిట్ అయిన లబ్బర్ పందు సినిమా రీమేక్ తో తెలుగు ఆడియన్స్ ని అలరించాలని చూస్తున్నాడు రాజశేఖర్.లబ్బర్ పందు సినిమాలో దినేష్ చేసిన పాత్రలో రాజశేఖర్ నటిస్తున్నారు. లబ్బర్ పందు సినిమా విలేజ్ క్రికెట్ నేపథ్యంతో తెరకెక్కిన సినిమా. ఐతే ఈ సినిమా తెలుగు వెర్షన్ లో రాజశేఖర్ తో పాటు విశ్వదేవ్ కూడా నటించనున్నాడు. సినిమాలో ఫిమేల్ లీడ్ గా కూడా రాజశేఖర్ డాటర్ చేస్తున్నారు. ఐతే సినిమాలో రాజశేఖర్ కి జోడీగా శివగామి రమ్యకృష్ణ నటించే ఛాన్స్ ఉందని తెలుస్తుంది.రాజశేఖర్ రమ్యకృష్ణ ఇద్దరిదీ సూపర్ హిట్ జోడీ. అల్లరి ప్రియుడు నుంచి దాదాపు వీళ్లు చేసిన అన్ని సినిమాలు కూడా సూపర్ హిట్ అయ్యాయి. ఐతే దాదాపు 30 ఏళ్ల క్రితం కలిసి నటించిన ఈ ఇద్దరు మళ్లీ కలిసి సినిమా చేస్తున్నారు. లబ్బర్ పందు తెలుగులో రాజశేఖర్ ఫ్యామిలీ రీమేక్ చేస్తున్నారు. డైరెక్షన్ బాధ్యతలను కూడా జీవిత రాజశేఖర్ చేస్తారన్న టాక్ ఉంది. ఐతే ఆ విషయంపై అఫీషియల్ కన్ ఫర్మేషన్ రావాలి.ఐతే ఓటీటీలో ఆల్రెడీ అందరు చూసిన లబ్బర్ పందు సినిమాను మళ్లీ తెలుగులో రీమేక్ చేయాలని అనుకోవడం రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ తెలుగులో ఇలాంటి కథలను మంచి డిమాండ్ ఉంటుంది. తన కంబ్యాక్ కి ఇది మంచి సినిమా అని భావిస్తున్నారు రాజశేఖర్. ఐతే సినిమాలో నటించడమే కాదు దినేష్ క్రికెట్ లో కూడా తన పర్ఫెక్షన్ చూపిస్తాడు మరి ఈ సినిమా కోసం రాజశేఖర్ క్రికెట్ ప్రాక్టీస్ కూడా చేసేందుకు రెడీ అయ్యారట.మొత్తానికి రిస్క్ లేనిదే కెరీర్ ముందుకు సాగదని ఈ టైం లో కూడా రీమేక్ సినిమాతో మెప్పించాలని చూస్తున్నారు రాజశేఖర్. సినిమాలో రమ్యకృష్ణ నటించడం కలిసి వచ్చే అంశమే అవుతుంది. ఇక లబ్బర్ పందు తెలుగు రీమేక్ డైరెక్టర్ ఇంకా మిగతా డీటైల్స్ త్వరలో తెలియనున్నాయి. సినిమా కోసం రాజశేఖర్ మాత్రం చాలా ఫోకస్ తో పనిచేస్తున్నారని తెలుస్తుంది.ఒకప్పుడు తన యాక్షన్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన రాజశేఖర్ ఇప్పుడు పూర్తిగా ఫాం కోల్పోయారు. ఐతే విలన్ గానో, సపోర్టింగ్ రోల్స్ తోనే తిరిగి ఛాన్స్ లు అందుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నా కూడా అవి కూడా పెద్దగా రావట్లేదు. ఐతే ప్రస్తుతం శర్వానంద్ బైకర్ లో మంచి రోల్ చేస్తున్నట్టు తెలుస్తుండగా ఇప్పుడు మరో రీమేక్ తో రాజశేఖర్ ఆడియన్స్ ని అలరించేందుకు వస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM